


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:222 ఆదివారం ,5-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## ఆటో డ్రైవర్ల కోసం

# ఉబర్ తరహా యాప్

- డ్రైవర్ల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేస్తాం
- ఆటోలపై జరిమానాల భారం తగ్గిస్తాం
- ప్రభుత్వం చేసే మంచి పనిని డ్రైవర్లే ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పరదాలు కట్టుకుని రాలేదు... దర్జాగా ఆటోలో వచ్చాం
- చెడుపై మంచి సాధించిన విజయమే పండుగల స్ఫూర్తి
- దుష్టులు మళ్లీ రాకూడదు... అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు
- 'ఆటో డ్రైవర్ సేవలో...' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 2.90 లక్షల డ్రైవర్ల ఖాతాల్లో రూ.463 కోట్ల జమ
- క్యాంప్ ఆఫీసు నుంచి సభా ప్రాంగణం వరకు 14 కిలోమీటర్ల దూరం ఆటోలో ప్రయాణించిన సీఎం
- వేర్వేరు ఆటోల్లో సభా ప్రాంగణానికి వచ్చిన డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్



4లో

**విజయవాడ, అక్టోబర్ 4 లక్ష్యం న్యూస్**

ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించి లబ్దిదారులకు చెక్కులు అందించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు వారి బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేశారు. రాష్ట్రంలోని 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశారు. సభా ప్రాంగణంలో డ్రైవర్లు అందించిన ఖాకీ చొక్కాలను ధరించి సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ..."కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరాయి. సంక్షేమం దరిచేరింది. ఉబర్, ర్యాపిడో వంటి యాప్ లు ఉన్నాయి. వీటి ద్వారా ఆటో డ్రైవర్లు కొంత మేర ఇబ్బంది పడుతున్నారు. వాటిని ప్రభుత్వం కంట్రోల్ చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఆటో డ్రైవర్ల కోసం ఓ యాప్ తెస్తాం. ఆ యాప్ ద్వారా ఆటో డ్రైవర్లకు బుకింగ్ లు వచ్చేలా చూస్తాం. కిరాయి కోసం ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం. యాప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఖర్చు పెడతాం. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి... ఆటో డ్రైవర్ల భవిష్యత్తును మరింత మంచిగా తీర్చిదిద్దేలా పనిచేస్తాం. ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ఎవరికి లంచాలు ఇవ్వకుండా, కార్యాలయాలకు తిరగకుండా అర్హుల అందరి బ్యా%శీ%క్ ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. అర్హులు ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా ప్రభుత్వానికి చెప్పండి... అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం."అని సీఎం చెప్పారు.

**గుంతలు పూడ్చాం... ఆటో రిపేర్ల ఖర్చు తగ్గించాం**

"గత పాలకులు రోడ్లను అస్సలు ఏ మాత్రం పట్టించుకోలేదు... ధ్వంసం చేశారు. మేం వచ్చేసరికి రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. గత పాలకుల హయాంలో వాహనాల్లో ప్రయాణిస్తే ఒళ్లు హూనం అయ్యేది. ఆటోల రిపేర్లకే ఎక్కువ డబ్బులు ఖర్చు అయ్యేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల రిపేర్లపై పెద్ద ఎత్తున ఫోకస్ పెట్టాం. రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. దీంతో వాహనాలు సాఫీగా సాగుతున్నాయి. రిపేర్లు ఖర్చు తగ్గింది. గతంలో ఆటోలపై పెద్ద ఎత్తున జరిమానాలు విధించేవారు. అనవసరంగా ఉన్న జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. చలనా విధానాన్ని సరళీకృతం చేయటంతో పాటు ఆటోలను ఈవీలుగా మారుస్తాం.. దీనికి ప్రభుత్వం సహకరిస్తుంది. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. ప్రజలను ఇబ్బంది పెట్టకండి. మీరు సహకరిస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పండి**

"ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి. డ్రైవర్లకు పండుగ. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. 15 నెలల్లో ప్రతీ పేదవాడి జీవితంలో మార్పు తెచ్చే దిశగా మెరుగైన పాలన అందిస్తూ వచ్చాం. కూటమి ప్రభుత్వం సూపర్ 6 అమలు చేస్తుంటే... ప్రధాని మోదీ సూపర్ జీఎస్టీ తెచ్చి ఆర్థిక భారం తగ్గించారు. చెప్పిన పని చెప్పినట్లుగా చేసే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. దేశ చరిత్రలో మరే రాష్ట్రంలో లేని సంక్షేమం సూపర్ 6 ద్వారా ఏపీలోనే అమలు చేస్తున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసే స్వేచ్ఛ ఇచ్చింది. ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి ఇవాళ వేదిక వరకూ వచ్చాను... వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను. అన్నా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం. మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. దసరా జరుపుకున్నాం... ఓజీ సినిమా చూశాం.. ఇప్పుడు ఆటో డ్రైవర్ల సేవలో ఉన్నాం. ఇలా నిత్యం ఏదోక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమం చేపడుతూనే ఉన్నాం. ఆటోడ్రైవర్ల ఇంట్లో ఆడబిడ్డలు కూడా రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణం వాడుకోవచ్చు. స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయ్యింది. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో అందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పించాం. 25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతాయి. డ్రైవర్ల కోసమే కాదు... ప్రజలందరికీ మంచి జరిగేలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. మంచి చేస్తోన్న కూటమి ప్రభుత్వం గురించి డ్రైవర్లంతా ప్రజలకు వాస్తవాలు వివరించాలి. మంచి చేస్తున్న ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి. ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సింది." అని సీఎం వివరించారు.

**దసరా, దీపావళి పండుగలే స్ఫూర్తి**

"దుష్టశక్తులను అంతం చేసినందుకు దసరా, దీపావళి పండుగలు జరుపుకుంటాం. ఈ పండుగలను మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. మన సంస్కృతిలో భాగమైన పండుగల్ని ఉత్సాహంతో చేసుకోవాలి. ఆ పండుగల సారాంశాన్ని గ్రహించాలి. రాష్ట్రానికి మళ్లీ దుష్ట శక్తులు రాకుండా జాగ్రత్త పడాలి. ఈ పండుగలు నేర్పించే పాఠాలను అర్థం చేసుకోవాలి. 16 నెలల క్రితం వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పాలన ఎక్కడికక్కడ ఆగిపోయింది. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు నడవనీయలేదు. 16 నెలల క్రితం వరకూ పరదాలు కట్టుకుని, గోతులు తవ్వారు. ప్రజల్ని భయాందోళనలో ఉంచారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. పేదల సంక్షేమంలోనూ డబ్బులు బొక్కేసిన

## ట్రోల్స్‌తో జన్‌నాయక్‌లు కాలేరు..



**న్యూఢిల్లీ:** బీహార్ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చిన ఘనత సిఎం నితీష్ కుమార్, ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆర్జేడీ-కాంగ్రెస్ హయాంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. నైపుణ్యాలు, నూతన ఆవిష్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించే యువశక్తిని సన్నద్ధం చేసేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. సోషల్ మీడియా ట్రోల్స్‌తో ఎవరూ 'జన్‌నాయక్' కాలేరని, ప్రజల ప్రేమాభిమానాలు, గౌరవం చూరగొంటేనే అది సాధ్యమని పరోక్షంగా రాహుల్‌గాంధీపై విమర్శలు గుప్పించారు. రూ.62,000 కోట్ల విలువైన విద్యా ప్రాజెక్టులను ప్రధాని బుధవారంనాడు అక్కడ నుంచి ప్రారంభించారు. మోదీ మాట్లాడుతూ, బిహార్‌లో నేడు మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలను పునర్నిర్మిస్తూ, ఉన్నత విద్యా సంస్థలను విస్తరిస్తూ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఆర్జేడీ హయాంలో విద్యావకాశాలు లేక ప్రజలు వలసల బాట పట్టేవారని, లెక్కకు మిక్కిలిగా కుటుంబాలు తమ పిల్లలను చదువుల కోసం, పనుల కోసం ఇతర రాష్ట్రాలకు పంపేవారని చెప్పారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఓబీసీల ఆరాధ్యదైవం జననాయక్ కర్పూరి ఠాకూర్ వారసత్వాన్ని ఆపాదించుకునేందుకు కొందరు నేతలు ప్రయత్నిస్తున్నారని, సోషల్ మీడియా ట్రోల్స్‌తో ఎవరూ జన్‌నాయక్‌లు కాలేరని, ప్రజల మనస్సుల్లో స్థిరమైన ముద్ర వేసుకున్న నేతలకే ఆ పేరు చెల్లుతుందని అన్నారు. గత ఏడాది కర్పూరి ఠాకూర్‌కు తమ ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించుకుందని, సామాజిక న్యాయం, విద్య ద్వారా సాధికారతకు పాటుపడిన కర్పూరి ఠాకూర్ పేరు చిరస్థాయిగా నిలిపేందుకు బిహార్‌లో జన్ నాయక్ కర్పూర్ ఠాకూర్ స్కిల్ యూనివర్శిటీని ప్రారంభించామని చెప్పారు.


## దేశం కోసం అవసరమైతే సరిహద్దులు దాటుతాం..

**- దేశానికి ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకైనా దిగుతామని హెచ్చరిక**



**న్యూఢిల్లీ:** రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారత ప్రజల రక్షణ, దేశ సమగ్రత కోసం ఎన్డీయే ప్రభుత్వం సరిహద్దులు దాటేందుకు కూడా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఢిల్లీలో జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు.దేశానికి ముప్పు వాటిల్లితే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకైనా వెనుకాడబోమని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా నిరూపించామని ఆయన అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్, 2019 బాలాకోట్ వైమానిక దాడులను కూడా ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.పహల్గామ్‌లో ఉగ్రవాదులు పౌరులను వారి మతం ఆధారంగా కాల్చి చంపారని, అయితే భారత్ మాత్రం మతం కోణంలో 'ఆపరేషన్ సిందూర్' చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నామని తెలిపారు. పాకిస్థాన్ లేదా పీవోకేలో ఏ సైనిక లేదా పౌర సంస్థలపైనా భారత్ దాడి చేయలేదని గుర్తు చేశారు

## ఆటో డ్రైవర్లకు సీఎం చంద్రబాబు వెన్నుపోటు



**మచిలీపట్నం:లక్ష్యం న్యూస్** రాష్ట్రంలో ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, వారికి నేడు పండుగ కాదు.. దండుగ రోజుగా గుర్తుండేలా చేశారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. మచిలీపట్నం క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కూటమి పార్టీలు ఎన్నికల ముందు డ్రైవర్ల కోసం మేనిఫేస్టోలో ప్రకటించిన దానికి, నేడు చేస్తున్న దానికి ఏమాత్రమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అర్హులైన లక్షలాధి మంది ఆటోడ్రైవర్లు, లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఈ ప్రభుత్వం వంచన మిగిల్చిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో అయిదేళ్ళపాటు మేనిఫేస్టోలో చెప్పినట్లుగా వాహనమిత్ర ద్వారా అర్హులైన ప్రతి ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు సీఎంగా వైయస్ జగన్ అండగా నిలిచారని గుర్తు చేశారు. నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని దుస్థితిలోనూ, తమ గొప్పతనంను సిగ్గులేకుండా చంద్రబాబు చాటుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇంకా ఆయనేమన్నారంటే...చంద్రబాబు, పవన్, లోకేష్‌లు మూడు ఖాకీచొక్కాలు వేసి ఆటో డ్రైవర్ల సేవలో అనే పేరుతో ఈ రోజు ఓ భారీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీలో ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి స్త్రీకి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అంటూ ఎన్నికలకు ముందు ఇదే కూటమి పార్టీలు ప్రచారం చేశాయి. మహిళలు స్వేచ్ఛగా ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చంటూ సాక్షాత్తు చంద్రబాబు ఊదరగొట్టారు. ఎన్నికలు అయిపోయి ఏడాదైనా, కూటమి అధికారంలోకి వచ్చినా కూడా ఉచిత బస్సు ఊసే ఎత్తలేదు. దీనిపై వైయస్ఆర్‌సీపీ పలుసార్లు కూటమి ప్రభుత్వాన్ని నిలదీసింది. రాష్ట్రంలోని మహిళాలోకం నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం కావడంతో చివరికి రెండు నెలల కిందట ఉచిత బస్సు ప్రయాణానికి అనేక ఆంక్షలతో అనుమతులు ఇచ్చారు.

## విశాఖలో వేడి గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనపై సీఎం చంద్రబాబు ఆవేదన

### - మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశం

**అమరావతి, అక్టోబరు 4: లక్ష్యం న్యూస్**

విశాఖ సీతంపేటలోని బెల్లం గణపతి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని విశాఖ జిల్లా కలెక్టరును ఆదేశించారు. దుర్గాదేవి మండపం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం వద్ద గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనలో చిన్నారులకు ఎలాంటి ఆపద లేదని కలెక్టర్ తెలిపారు. మొత్తంగా 20 మంది చిన్నారులను ఆస్పత్రికి తీసుకెళ్లామని.. ఆరుగురు చిన్నారులకు గాయాలు కొంచెం ఎక్కువగా ఉండడంతో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఇక స్వల్పంగా గాయాలైన పిల్లలకు ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారని వెల్లడించారు. వారి ఆరోగ్య పరిస్థితిని మానిటర్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉందని... ఎలాంటి ప్రాణాపాయం లేదని అధికారులు చెప్పారు.

### ఐటీ చట్టానికి రాష్ట్రం మార్పులు చేయలేదు

## పొన్నవోలు సుధాకర్‌రెడ్డి

**హైదరాబాద్:లక్ష్యం న్యూస్** ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతు నొక్కడమే ధ్యేయంగా ఐటీ చట్టాన్ని సవరించేందుకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసినా, వారి సిఫార్సులు న్యాయస్థానాల్లో నిలబడవని వైయస్ఆర్‌సీపీస్టేట్ జనరల్ సెక్రటరీ, మాజీ అడిషినల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.... కేంద్ర పరిధిలో ఉన్న ఐటీ చట్టానికి మార్పులు చేసే అధికారం రాష్ట్రాలకు ఉండవని తెలిసీ మంత్రులతో కమిటీని ఏర్పాటు చేయడం అవివేకమైన చర్యగా పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తున్న ప్రభుత్వ చర్యలు ఎప్పటికీ నెరవేరవని గట్టిగా బదులిచ్చారు.

### ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా

## ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

- గత అయిదేళ్ల అరాచకపాలనలో ఆటోడ్రైవర్లను ఇబ్బందుల పాల్జేశారు
- యువగళంలో ఇచ్చిన హామీ మేరకు ఆటోలపై గ్రీన్ ట్యాక్స్ తగ్గించాం
- మీ రుణం తీర్చుకునేందుకే ఆటోడ్రైవర్ సేవలో పథకాన్ని ప్రవేశపెట్టాం
- ఆటోడ్రైవర్ సేవలో కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్



**మంగళగిరి అక్టోబర్ 04 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

గత ఎన్నికల్లో ప్రజలు మాపైన ఒక పవిత్ర బాధ్యత పెట్టారు. గత పాలకులు మీటింగ్ పెడితే పరదాలు, బారికేడ్లు కట్టేవారు. ఈరోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సామాన్యుల మాదిరి మీ ముందుకు వచ్చారు. మీ రుణం తీర్చుకోవడమే మా లక్ష్యం. అహర్నిశలు కష్టపడి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన ప్రతిహామీ నిలుపుకునే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆటోడ్రైవర్ సేవలో పథకం ప్రారంభోత్సవం సందర్భంగా విజయవాడ సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి లోకేష్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ సర్కారు ఉంది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీగారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో డబుల్ ఇంజన్ సర్కారు అద్భుతంగా పనిచేస్తుండటం వల్లే ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలుగుతున్నాం. ఇది మీ అందరి ప్రభుత్వం... మళ్ళీ వస్తాం... మీ పిల్లల భవిష్యత్తు చూసుకునే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.ఇంట్లో ఎన్ని ఇబ్బందులు ఉన్నా... ఆటో ఎక్కిన వారిని నవ్వుతూ పలకరించేది ఆటో డ్రైవర్లు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర రాజకీయాల వరకూ చర్చించేది ఆటోలోనే అని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. పోయిన ఐదేళ్లు ఎంత అరాచక పాలన చేశారో చూసాం.. మీ మౌత్ పబ్లిసిటీ దెబ్బకి వై నాట్ 175 కాస్త కేవలం 11 అయ్యింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు డ్రైవర్ గా నటించిన సినిమా డ్రైవర్ రాముడు. మీ అందరి బాలయ్య.. నా ముద్దుల మావయ్య డ్రైవర్ గా నటించిన సినిమా లారీ డ్రైవర్. పవనన్న డ్రైవర్ గా నటించిన సినిమా అత్తారింటికి దారేది. అన్న ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసి చైతన్యరథంపై తిరిగితే ఢిల్లీ గడగడ లాడింది. మన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ఆటో డ్రైవర్ల కష్టాలు బాగా తెలుసు. ఆయన ఎప్పుడు అధికారంలో ఉన్నా ఆటో డ్రైవర్లకు సహాయం అందిస్తూనే ఉన్నారు. వారి కష్టాలు తీర్చేందుకే ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించింది.ఒక ఆటో వెనుక రాసిన కొటేషన్ నాకు బాగా నచ్చింది. "వర్షం ఎలా పడుతుంది అని మీ పిల్లలు అడిగితే..దేవుడు కురిపిస్తాడని చెప్పొద్దు... ఒక మొక్క నాటితే ఒక చుక్క వర్షం పడుతుంది అని చెప్పండి..


2లో

### రోడ్ల నిర్మాణంలో

## జాప్యాన్ని సహించం ..

**గుంటూరు అక్టోబర్ 4 లక్ష్యం ప్రతినిది**

అధ్వానంగా మారిన రోడ్లను ఆధునికరించి అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు .శనివారం అయిన కలెక్టరేట్లో కలెక్టర్ అన్సారియా తో కలిసి ఆర్ అండ్ బి. పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలోని ఆర్ అండ్ బి రోడ్లను మున్సిపల్ కార్పొరేషన్ కు అప్పగిస్తే వాటి నిర్వహణ మెరుగవుతుందన్నారు. అలాగే వివిధ పథకాల కింద మంజూరైన రోడ్లలో నేటికీసగం ఎందుకు ప్రారంభం కాలేదో చెప్పాలని అధికారులను నిలదీశారు. తక్షణమే పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని అన్నారు. అలాగే గోతులమయంగా మారిన రోడ్లను వెంటనే పూడ్చి మరమ్మత్తులు చేయాలన్నారు. రోడ్ల నిర్మాణానికి నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలన్నారు. పనులు నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. పంచాయతీరాజ్ భవనాలకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. అలాగే అమరావతి రోడ్డు ఆధునీకరణకు ఆరున్నర కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. గత



ప్రభుత్వం రోడ్లన్నిటిని గుంతలు గోతులుగా మార్చిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యుద్ధ ప్రాతి పాదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తొలగించిందన్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బి, పంచాయతీ, మున్సిపల్ శాఖల పరిధిలోని అన్ని రోడ్లను ఆధునికరిస్తున్నట్లు కేంద్ర గ్రామీణ అభివృద్ధి సమాచార శాఖ సహాయ మంత్రి చంద్రశేఖర్ ప్రకటించారు.

# సంపాదకీయం

# ఏమైంది? సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీకి

వారంలో ఐదు రోజులు పని.. ఐదు అంకెలకు మించిన జీతం.. బోనస్ లు.. ఇంక్రిమెంట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సౌకర్యాలు.. కంపెనీ మారితే చాలు శాలరీ హైక్ అయ్యేది. కనివిని ఎరుగని రేంజ్ లో కనక వర్షం కురిసేది. ఐటి ఇండస్ట్రీలో పనిచేసే ఎంప్లాయి ల గురించి పై ఉపోద్ఘాతం మాదిరిగానే చెప్పుకునేవారు.. అంతేకాదు ఐటీ పరిశ్రమలో పనిచేసే వారికి అమ్మాయిలను ఇవ్వడానికి చాలామంది పోటీపడేవారు. కోరినంత కట్నం.. తగినంత బంగారం.. కావలసినంత పొలాలు ఇచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్న పరిస్థితులు.. ఐటీ సేవలకు తగ్గిన గిరాకీ.. ఫలితంగా ఐటి పరిశ్రమ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. పైగా కృత్రిమ మేధ అందుబాటులోకి రావడంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. గడచిన మూడు సంవత్సరాలుగా ఐటీ పరిశ్రమలో తొలగింపులు తప్ప కొత్త నియామకాలు లేవు. ప్రాంగణ నియామకాలు లేకపోవడంతో చాలామంది నిరుద్యోగులుగా మిగులుతున్నారు. ఒకవేళ నియామకాల ప్రక్రియ జరిగినప్పటికీ ఉద్యోగాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఇక కోర్ ఇంజనీరింగ్ కు డిమాండ్ తగ్గడంతో చాలామంది సాఫ్ట్వేర్ వైపుకు వస్తున్నారు. దీంతో కోర్సులు చదివేవారు పెరిగిపోతున్నారు. ఉద్యోగాలు వారికి తగ్గట్టుగా లేకపోవడంతో నిరుద్యోగం పెరిగిపోతుంది. ఉద్యోగాల కల్పనలో అంతరం వల్ల యువతలో నిరాశ కనిపిస్తోంది.మూడు సంవత్సరాలుగా ఐటీ ఇండస్ట్రీ తిరోగమనాన్ని ఎదుర్కొంటున్నది. ఇదే అదునుగా కంపెనీలు కూడా అడ్డగోలుగా ఉద్యోగాలలో కోతలు విధిస్తున్నాయి. దీంతో చాలామంది ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మన దేశంలో పేరు పొందిన ఐటీ కంపెనీలు ఉద్యోగాల కోత విధిస్తున్నాయి. తాజాగా టిసిఎస్ కంపెనీ కూడా ఉద్యోగాలలో దారుణమైన కోత విధించింది ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలు తీర్చలేని ఉద్యోగులను మొహమాటం లేకుండా బయటికి పంపించేస్తోంది. సంస్థతో దీర్ఘకాలం అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం రెండు సంవత్సరాల పాటు వేతనాన్ని పరిహారంగా ఇస్తోంది. ఈ ఏడాది జూలై నెలలో దాదాపు 12,000 మందికి ఉద్వాసన పలికింది టీసీఎస్. ఇందులో భాగంగానే వారికి 3 నెలల పాటు నోటీస్ పీరియడ్ ఇస్తోంది. ఆ మూడు నెలలకు కంపెనీ ఉద్యోగులకు వేతనం చెల్లిస్తోంది. దీనికి తోడు అదనంగా ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు పరిహారం ప్యాకేజీ కింద వేతనం చెల్లిస్తోంది. ఎనిమిది నెలలకు మించి బెంచ్ పై ఉండే వారికి సింప్లర్ ప్యాకేజీ అమలు చేస్తోంది. వారికి నోటీస్ పీరియడ్లో ఉన్న వేతనాలు మాత్రమే చెల్లిస్తోంది.సంస్థతో 10 నుంచి 15 సంవత్సరాల అనుబంధం ఉన్న వారు తాజా లే ఆఫ్ లో ఉద్యోగం కోల్పోతే.. వారికి ఏడాదిన్నర పాటు వేతనాన్ని చెల్లిస్తోంది. 15 సంవత్సరాలకు మించి సంస్థతో అనుబంధం ఉన్నవారికి గరిష్టంగా రెండు సంవత్సరాలు పాటు వేదనంగా చెల్లిస్తోంది. అవుట్ ప్లేస్మెంట్ సేవలను కూడా అందిస్తోంది. ఒకవేళ మానసిక ఆరోగ్యం బాగోలేకపోయిన వారికి టిసిఎస్ కేర్ ప్రోగ్రాం కింద చికిత్స లేదా తెరపి అందిస్తోంది. ఒకవేళ రిటర్మెంట్ కు దగ్గర పడిన వారికి ముందస్తు పదవి విరమణ కూ అవకాశం కల్పిస్తోంది టిసిఎస్. వీరికి వారి అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు వేతనాన్ని పరిహారం ప్యాకేజీ కింద చెల్లిస్తోంది. అంతేకాదు బీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేసే ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించడం పరిశ్రమను షాక్ కు గురి చేసింది. అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు 15,000 మంది ఉద్యోగులను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ మరింత ఆందోళన కలిగించే విషయం చెప్పింది. రాబోయే రోజుల్లో మరిన్ని లేఆఫ్స్ ఉంటాయని అంచనా వేస్తోంది. దీంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయి.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ కారణంగా టెక్ ఇండస్ట్రీలో భారీ మార్పులు వస్తున్నట్లు నాస్కామ్ తెలిపింది. బెంగళూరులో జరిగిన మీటింగ్ లో ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో పరిణామాలపై చర్చించింది. వర్క్ జరిగే విధానం పూర్తిగా మారిపోతోందని పేర్కొంది. సంప్రదాయ నైపుణ్యాల అవసరం చాలా తక్కువగా ఉంటుందని, కంపెనీలు తమ లక్ష్యాలకు అనుగుణంగా అడ్జస్ట్ అవుతున్నట్లు వివరించింది.ఐటీ ఇండస్ట్రీ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త టెక్నాలజీ వైపు వెళ్తోందని నాస్కామ్ ప్రెసిడెంట్ రమేష్ నంబియర్ పేర్కొన్నారు. ఈ మార్పు ద్వారా ఉద్యోగులను ఎక్కువగా నియమించుకోవడంపై జాబ్ గ్రోత్ ఆధారపడదని తెలిపారు. అయితే ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం పడకుండా ఉండేలా కంపెనీలకు సాయం చేసేందుకు నాస్కామ్ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు.ఐటీ ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో డిమాండ్ పెరుగుతుందని, అయితే కొత్త నైపుణ్యాలు ఉన్నావారికే అవకాశాలు లభిస్తాయని నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వెలమకన్ని తెలిపారు. ముఖ్యంగా ఏఐ నైపుణ్యాలు అవసరం అన్నారు. క్లయింట్లు ప్రతి సంవత్సరం 15 శాతం మెరుగైన ఉత్పాదక కోరుకుంటున్నారని, కంపెనీలు పాత టెక్నాలజీపై పని చేసే ఉద్యోగులను కోరుకోవని చెప్పారు. అయితే ఎంట్రీ లెవెల్ ఉద్యోగులకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. వారికి కొత్త సాంకేతికతపై శిక్షణ ఇస్తే ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఉండదన్నారు.లేఆఫ్స్ కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో ఎక్కువగా మిడ్, హై లెవెల్ ఉద్యోగులే ఉంటున్నారు. ఎంట్రీ లెవెల్ ఉద్యోగులపై ఎక్కువ ప్రభావం లేదు. జీతాలు ఎక్కువగా ఉండటం, కొత్త నైపుణ్యాలు లేకపోవడంతో కంపెనీలు మిడ్, హై లెవెల్ సిబ్బందిని తొలగించి ఖర్చు తగ్గించుకుంటున్నాయి. ఐటీ ఇండస్ట్రీలోనే కొనసాగాలంటే ఎప్పటికప్పుడు అధునాతన సంకేతికతల్లో నైపుణ్యం పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా
## ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

(మొదటి పేజీ తరువాయి )

"అనే కొటేషన్ ద్వారా పర్యావరణ పరిరక్షణపై ఒక ఆటో డ్రైవరన్న ప్రచారం చేస్తున్నాడు. అందరూ బాగుండాలి...అందులో నేనుండాలి. జరభద్రం భయ్యా..మనమంతా క్షేమంగా ఇంటికి చేరాలి వంటి ఆటో వెనుక కొటేషన్లు లాగానే వారు తమ మంచితనాన్ని చాటుకుంటున్నారు. పెద్దమనసున్న వ్యక్తులు ఆటోడ్రైవర్లు. ఆటోలో బ్యాగు మరిచిపోయి వెళ్లిపోతే....వెతికి మరీ అప్పగిస్తున్నారు. మొబైల్ వదిలిపోతే... తిరిగి ఇస్తున్నారు. విలువైన వస్తువులను పోలీసులకు అప్పగిస్తున్నారు. ఆటో యూనియన్ల ద్వారా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆటో వెనుక ఉండే నవ్వు తెప్పించే ఆహ్లాదకరమైన కొటేషన్లు అందరినీ ఆకట్టుకుంటాయి. అప్పుచేసి కొన్నానురా... నన్ను చూసి ఏడవకురా.. %ఎఆ% అని ఆశపెట్టకు.. %ఎఎవ% అని బాధ పెట్టకు... వంటివి చాలా సరదాగా ఉంటాయి. ఎన్ని సమస్యలున్నా... ఎన్ని కష్టాలున్నా... నవ్వుతూ ప్రయాణీకులను ఆదరిస్తారు ఆటోడ్రైవర్లు. యువగళం పాదయాత్రలో ఆటో డ్రైవర్లతో సమావేశమై వారి సమస్యలు, కష్టాలు తెలుసుకున్నాను. కామన్ మ్యాన్ కార్ ఆటో... వానొస్తే తడవకుండా ఇంటిదగ్గర దింపేది మీరే. గత వైసిపి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. కుడి చేత్తో పది ఇచ్చి ఎడమ చేత్తో వంద లాగేశారు. వైసీపీ ఐదేళ్లలో పాలనలో గుంతలలో పడి ఆటోలకు జరిగిన ప్రమాదాలకు లెక్కేలేదు. పోయిన ప్రాణాలు ఎన్నో? ఆటోల రిపేర్లకు వేలకు వేలు ఖర్చు చేయలేక ఆటోలు అమ్ముకున్నారు. గతంలో గ్రీన్ ట్యాక్స్ పేరుతో బాదేశారు. వైసిపి హయాంలో గుంతలు పూడ్చే దిక్కు లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పవనన్న నేతృత్వంలో రూ.3వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గుంతలు పూడ్చాము. పాత వాహనాలపై ఉన్న గ్రీన్ ట్యాక్స్ రూ.20 వేలను రూ.3 వేలకు తగ్గించాం. యువగళంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆటో స్టాండ్లలో చార్జింగ్ పాయింట్, వాటర్, ఇతర మౌలిక సదుపాయాల కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.అప్పట్లో మంత్రి రోజా గారు మహిళల్ని కించపరిచేలా మాట్లాడారు. ఆమెకు చీర,గాజులు ఇచ్చి నిరసన తెలిపేందుకు తెలుగు మహిళలు ఆటోలో వెళ్లారు. ఆటోలో మహిళలను తీసుకెళ్లిన హామీద్ బాషాకి చెందిన ఆటోని పోలీసులతో మంత్రి రోజా సీజ్ చేయించారు. ఈ విషయాన్ని చంద్రబాబు గారికి చెబితే ఎలాంటి సాయమైనా చేసి హామీద్ ను ఆదుకోవాలని చెప్పారు. సామాన్యుడి కారు ఆటో, వర్షం వస్తే ఇంటికి తీసుకెళ్లేది ఆటో డ్రైవర్లు. పిల్లల్ని భద్రంగా స్కూలుకి తీసుకెళ్లి తెచ్చేది మీరే...అనారోగ్యమైతే అంబులెన్సులా మారి ఆస్పత్రికి తీసుకెళ్లేది ఆటోవాళ్లే. పనికి వెళ్లాలన్నా, ఆఫీసుకు చేరుకోవాలన్నా, బస్సూ, రైలు ప్రయాణాలకు ఫీడర్ వెహికల్ ఆటో మాత్రమే. మీరు ఆటో తోలడం ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నారు. మీ రుణం తీర్చుకునేందుకే ఈ పథకం పేరు %-%ఆటో డ్రైవర్ల సేవలో %-% అని పెట్టాం. కార్మికులు, డ్రైవర్లు భక్తిశ్రద్ధలతో తమ వాహనాలు పూజలు చేసి, ఆనందంగా దసరా పండుగ చేసుకున్నారు. దసరా అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఒక్కో డ్రైవరుకు రూ.15000 ఇస్తున్నాం. సుమారు 3లక్షలమందికిడ్రైవర్లకు ఈ పథకం కింద రూ.436 కోట్లు అందిస్తున్నాం. ఆవకాయ్ పట్టాలన్నా , అంతరిక్షానికి వెళ్లాలన్నా, ఆటో తోలాలి అన్నా మహిళలే. నేను ఈ వేదిక కు వచ్చిన ఆటోను డ్రైవ్ చేసింది మహిళా ఆటో డ్రైవర్ స్వర్ణలత. ఆమె ఇంట్లో కష్టాలు నేను తెలుసుకున్నా. మగవాళ్లకన్నా ఆ అక్కే అద్భుతంగా ఆటోనడిపింది. స్వర్ణలత ఆటోతోలుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇంట్లో ఆమె భర్త సహకరిస్తున్నారు. కలసికట్టుగా కుటుంబాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పిల్లల్ని బాగా చదివించు కుంటున్నారు. కూటమి ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ కార్యక్రమాలు ఆవిడకు అందాయి. తల్లికి వందనం వచ్చింది, దీపం పథకంలో సిలెండర్లు వచ్చాయి, వారి అత్తగారికి ప్రజాప్రభుత్వంపెన్షన్ ఇస్తుంది. మహిళల్ని గౌరవిస్తేనే సమాజం బాగుపడుతుంది. మహిళలను కించపర్చేపదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. అలాంటి పదాల వాడకూడదు. మహిళలను గౌరవించడంపై ప్రతి ఆటోడ్రైవర్ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

### ఉమామహేశ్వర స్వామి ఆలయ
# ధర్మకర్తల మండలి నూతన కమిటీ

**గుంటూరు అక్టోబర్ 4 లక్ష్యం ప్రతినిధి**

కొత్తపేట ఉమామహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అంకిత భావంతో, అహర్నిశలు పాటుపడుతామని ఆలయ కమిటీ నూతన చైర్మన్ అయినా బత్తిన శేష తల్వ సాయి ప్రకటించారు. శనివారం ఉమామహేశ్వర దేవస్థానంలో నూతన ధర్మకర్తల మండలి పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది .కమిటీ డైరెక్టర్లుగా ఎర్ల వాణి ,కుమార్, జ్యోతి, లక్ష్మి, భారతి తదితరులతో స్థానిక ఎమ్మెల్యే నసీర్, ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఆలయం అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాల కల్పనకు నూతన కమిటీ కట్టుబడాలని పిలుపునిచ్చారు . తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్రగోపు నాగేశ్వరరావు అధ్యక్షతన నూతన కమిటీ కొలువు తీరింది. ఈ సందర్భంగా శేష తల్వ సాయి , నాగేశ్వరావు మాట్లాడారు. ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లకుండా, నిత్యం పూజ కార్యక్రమాలతో భక్తులకు సదుపాయాలు కల్పించేలా కృషి జరుగుతుందని వివరించారు.

# తన పెళ్లికి రావాలని లోకేష్ కు ఓ అభిమాని ఆహ్వానం

- **అభిమాని ఇంట ప్రత్యక్షమైన యువనేత నారా లోకేష్**
- **ఆనందంతో పొంగిపోయిన పెళ్లి కుమార్తె కుటుంబం**

**మంగళగిరి అక్టోబర్ 04 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

తాను ఎంతటిస్థాయిలో ఉన్నా అభిమానులు, పార్టీ కార్యకర్తల కోసం ఎందాకైనా వెళ్లే నైజం యువనేత నారా లోకేష్ సొంతం. లోకేష్ లోని ఆ విలక్షణమైన వ్యక్తిత్వమే లక్షలాదిమంది యువతను ఆయనకు అభిమానులుగా మార్చింది. తమ పెళ్లికి రావాలని ఓ మహిళా అభిమాని పంపిన ఆహ్వానాన్ని మన్నించిన లోకేష్ శనివారం అకస్మాత్తుగా వారి ఇంట ప్రత్యక్షం కావడంతో ఆ అభిమాని నోట మాటరాలేదు. యువగళం ద్వారా లక్షలాదిమంది యువతీయువకుల్లో చైతన్యాన్ని రగిల్చి జగన్మోహన్ రెడ్డి



అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించడంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర కీలకపాత్ర పోషించింది. యువగళంలో భాగంగా 2023 ఆగస్టు 20వతేదీన యువనేత నారా లోకేష్ విజయవాడ నగరంలో నిర్వహించిన పాదయాత్రకు నభూతో నభవిష్యత్ అన్నవిధంగా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఆరోజు విజయవాడలో లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర మరుసటిరోజు (21-3-2023) తెల్లవారుజామున 3.30గంటల వరకు కొనసాగింది. అర్ధరాత్రి వేళలో సైతం వేలాదిమంది ప్రజలు రోడ్లవెంట నిలబడి యువనేతకు బ్రహ్మరథం పట్టారు. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ (భవ్య) అనే యువతి ఆనాటి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం తెలిపింది. యువగళం యాత్ర ద్వారా లోకేష్ అభిమానిగా మారిన భవ్య... తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానపత్రిక పంపించారు. శనివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో భవ్య వివాహం జరగనుంది. బిజీ షెడ్యూలు ఉన్నప్పటికీ మంత్రి లోకేష్ శనివారం మధ్యాహ్నం మొగల్రాజపురంలోని తన అభిమాని భవ్య ఇంటికి వెళ్లి ఆమెకు ఆశీర్వచనాలు అందజేశారు. అకస్మాత్తుగా అభిమాన నేత లోకేష్ తమ ఇంటికి రావడంతో భవ్యతోపాటు ఆమె తల్లిదండ్రులు నాగుమోతు రాజా, లక్ష్మి ఆనందంతో పొంగిపోయారు. యువనేత లోకేష్ ను చూసి వారి ఉద్వేగానికి గురయ్యారు.

# దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు జరగని రీతిలో రాష్ట్రంలో పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు

- **గత సంవత్సరం సంక్షేమ కార్యక్రమాలకు 46 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసాం**
- **ఎన్నికల ఇచ్చిన హామీలే కాక చెప్పని పథకాలను కూడా అమలు చేస్తున్నాం**
- **జిల్లాలో 10 వేల 655 మంది లబ్దిదారులకు రూ. 16 కోట్లు పంపిణీ**
- **ఏలూరులో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్**

**ఏలూరు, అక్టోబర్, 4 (లక్ష్యం) ప్రతినిధి:** దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో పాల్గొని ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ దారులకు 15 వేల రూపాయల చొప్పున చెక్కును స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్నదని, గత సంవత్సరం 46 వేల కోట్ల రూపాయలను సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేశామన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఏలూరు జిల్లాలోని 10 వేల 655 మంది లబ్దిదారులకు రూ. 16 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇంకా అర్హులెవరైనా మిగిలి ఉంటె, దగ్గరలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను రాజకీయ లబ్ది కోసం కాకుండా బాధ్యతగా నెరవేరుస్తున్నామన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకం సూపర్ హిట్ అయిందన్నారు. అవ్వా ,తాతలకు పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచామన్నారు, ప్రతీ నెల 2712 కోట్ల రూపాయలు పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. గత దీపావళికి ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేసే సమయానికి గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు రైతులకు, 1674 కోట్ల రూపాయలు, మిల్లర్లకు వెయ్యి కోట్ల బకాయిలు పెట్టిన బకాయిలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి ఉచిత గ్యాస్ పంపిణీకి ముందుకు వెళ్లండని చెప్పారని, 2500 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 2. 81 కోట్ల గ్యాస్ సిలెండర్లను కోటీ 4 లక్షల కుటుంబాలకు అందించామన్నారు. స్త్రీ శక్తీ పథకం కింద 96 శాతం మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారన్నారు. మహిళల విద్య, ఉపాధికోసం దూర ప్రాంతాలకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఉపయోగపడుతున్నదన్నారు. తల్లికివందనం పథకాన్ని కుటుంబంలో ఒక్కరికి అమలు చేసేందుకే గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని, కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నప్పటికీ అందరికీ తల్లికి వందనం కార్యక్రమం అమలుచేశామన్నారు. తమ ప్రభుత్వం ప్రజా సమస్యలపై వెంటనే స్పందించే ప్రభుత్వమని, ఆటో డ్రైవర్లు గ్రీన్ టాక్స్ సమస్యపై తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చినప్పుడు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండవ కేబినెట్ మీటింగ్ లో పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి లో ఎక్కడా వెనుకడుగువేయబోమని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. ఆటోలపై విధించిన అపరాధ రుసుము తగ్గించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తానన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో వాహనానికి భీమా, ఫిట్నెస్ సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఏలూరు జిల్లాను రాష్ట్రంలోని అభివృద్ధిలో మొదటి 5 స్థానాలలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. జీఎస్టీ 2. %వా% లో 800 కు పైగా వస్తువులపై పన్నులను తగ్గించామన్నారు. కొత్త ఆటో కొనుగోలులో 24 వేల రూపాయల వరకు ఆదా చేయవచ్చన్నారు. విద్యా, వైద్యం, భీమా లపై జీఎస్టీ ని ఎత్తివేశామన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంలో 10 వేల 655 మంది అర్హులుగా గుర్తించామని, వీరికి 15 రూపాయలు చొప్పున 15. 98 కోట్ల రూపాయలు అందిస్తున్నామన్నారు. ఇంకా అర్హులెవరైనా మిగిలి ఉంటె, దగ్గరలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ 6.. సూపర్ హిట్ అయిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఉచిత బస్సు పథకం కారణంగా తమ జీవనభృతి పోతుందన్న ఆటో డ్రైవర్ల విజ్ఞప్తి పరిశీలించిన





రాష్ట్ర ముఖ్యమంత్రి 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని హామీ ఇవ్వకున్నా కూడా అమలు చేశారన్నారు. ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని ఆటో డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో వంటి గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఏలూరు పట్టణంలో 1880 మంది ఆటో డ్రైవర్లకు 2.82 కోట్ల రూపాయలు అందించారన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పాల్గొన్న 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని సభావేదిక వద్ద ప్రత్యక్ష ప్రసారం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, ఆర్డీఓ యం.అచ్యుత అంబరీష్, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, ఉప రవాణా కమీషనర్ కరీం , ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ పంకజ్ కుమార్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్ పెదబాబు, వడ్డెర కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు తహసీల్దార్ గాయత్రి, ఆటో యూనియన్ నాయకులు లీలాకృష్ణ, సూరిబాబు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు, ప్రభృతులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి నాదెండ్ల మనోహర్ ఎంఎల్ఏ బడేటి చంటి, మేయర్ షేక్ నూర్జహాన్ లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు

మంత్రి నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) , మేయర్ షేక్ నూర్జహాన్, వివిధ ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ దుస్తులతో ఆటోలో సభాస్థలికి వచ్చారు.

# పన్ను తగ్గింపు ప్రయోజనాలను ప్రజలకు చేర్చండి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

జిఎస్టి 2.0 ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన పని ప్రయోజనాలను వినియోగదారులకు అందించాలని పిడుగురాళ్ల వాణిజ్య పనుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి నారాయణ శాస్త్రి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో వ్యాపారులు అకౌంటెంట్స్ ఆడిటర్లు తో కలిసి జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నారాయణ శాస్త్రి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేకమార్లు ఉన్నత స్థాయి సమీక్షలు జరిపి ప్రజలందరికీ ఆర్థిక చేయూతని అందించేందుకు జీఎస్టీ నాలుగు పన్ను శ్లాబులను రెండు శ్లాబులకు కుదించినట్లు వివరించారు. తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్ను ఆదాయం రెండు లక్షల కోట్లు తగ్గుతుందన్నారు. మన రాష్ట్రానికి వార్షికంగా 8 వేల కోట్లు ఆదాయం తగ్గుతుందన్నారు. ప్రభుత్వాలకు ఆదాయం తగ్గినా, అంతిమంగా ప్రజలకు ఆర్థిక చేయూత లభిస్తుందని, పాలక ప్రభుత్వాలు నిత్యవసర వస్తువులు, కిరాణా సామాగ్రి, ఆరోగ్యం, జీవిత బీమా, ఆరోగ్య భీమా, వాహనాల బీమా , దుస్తులు, వాహనాలు, మందులు, స్టేషనరీ, ట్రాక్టర్లు, కార్లు , మోటార్ సైకిళ్లు, టీవీలు, ఏసీలు, సిమెంటు తదితరపై పన్నులను తగ్గించినట్లు తెలిపారు. తగ్గిన పన్ను బెనిఫిట్స్ ను




జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ బి నారాయణ శాస్త్రి

ప్రజలకు అందించే క్రమంలో వ్యాపార వర్గాలు కీలకంగా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. వ్యాపారులకు కూడా పన్ను తగ్గింపు వలన పెద్దగా నష్టం వాటిల్లదని వివరించారు. మున్సిపల్ కమిషనర్ డి వేణుబాబు మాట్లాడుతూ ఏదైనా ఒక రాయితీని ప్రభుత్వాలు అందిస్తే అది ఆయా వర్గాలకు మాత్రమే ప్రయోజనం కలుగుతుందన్నారు. జిఎస్టి 2.0 వలన దేశ ప్రజలందరికీ లబ్ధి చేకూరినట్లు వివరించారు. క్రయ విక్రయాల ద్వారా ప్రజలకు ఆర్థిక పొదుపు లభిస్తుందన్నారు. మోటారు వాహనాల అధికారి శేషురెడ్డి మాట్లాడుతూ, వాహనాల పై ఉన్న 28% పన్ను 18 శాతానికి తగ్గినట్లు వివరించారు . ఈ మేరకు వాహనాల అమ్మకందారులు పన్ను శాతం తగ్గించి వాహనాల అమ్ముతున్నట్లు వివరించారు. జిల్లా పరిశ్రమల అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ దేశీయ తయారీ ఉత్పత్తులని వ్యాపారులు అమ్మకాలు నిర్వహిస్తే భారత దేశ ఆర్థిక ప్రగతి పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ డిసిటీఓ శేషగిరిరావు అధికారులు పీటర్ బాబు ఇమ్రాన్ ఖాన్ ఆడిటర్లు వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం ,5-10-2025

## మౌంట్ లిటేరా జి స్కూల్' నిర్మాణానికి భూమి పూజ చేసిన కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని

**గుంటూరు అక్టోబర్ 4 లక్ష్యం ప్రతినిధి**

అంతర్జాతీయ ప్రమాణాలతో మాదల చైతన్య,మీనా రత్న ఆధ్వర్యంలో మాదల జయశ్రీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా మౌంట్ లిటేరా జి స్కూల్ గుంటూరులో ఏర్పాటు చేయడం శుభ పరిణామమని కేంద్ర మంత్రి, గుంటూరు పార్లమెంటు సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం గుంటూరు పలకలూరు రోడ్డు ఎల్ఐసి కాలనీ నందు మాదల జయశ్రీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ ప్రమాణాలతో నెలకొల్పనున్న మౌంట్ లిటేరా జి స్కూలు నిర్మాణానికి కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గుంటూరు పట్టణం ఎడ్యుకేషనల్ హబ్ గా కానున్నందుకు చాలా



సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో విద్యను అందించే దిశగా మాదల జయశ్రీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు మాదల చైతన్య, మాదల మీనారత్న 'మౌంట్ లిటేరా జి స్కూలు' ఏర్పాటు చేయాలనుకోవడం హర్షనీయమన్నారు. చదువు అంటే కేవలం ర్యాంకులే ప్రామాణికంగా కాకుండా క్రీడలు, విజ్ఞాన సముపార్జనే దిశగా కొనసాగించేలా ఉండాలన్నారు. భావితరాల భవిష్యత్తు విద్యుత్ పైనే ఆధారపడి ఉంటుందన్నారు. మన సంస్కృతీ, సంప్రదాయాలు, భాషను గుర్తుంచుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సింది విద్యా సంస్థలే అన్న విషయాన్ని మర్చిపోకూడదన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన మన సాంప్రదాయేతర మూలాలను మరచిపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రథమ పౌరులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని), ఎమ్మెల్యేలు బూర్ల

## ఆటో డ్రైవర్ల సేవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి

## తరలి వెళ్లిన 50 మంది లబ్ధిదారులు




**కొల్లిపర అక్టోబర్ 04 (లక్ష్యంన్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటో డ్రైవర్ల సేవ పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా శనివారం కొల్లిపర మండల ప్రజా పరిషత్ కార్యాలయము నుండి విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియం నందు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియం నందు ప్రారంభోత్సవ కార్యక్రమానికి 50 మందితో బస్సులో తరలి వెళ్లారు. కార్యక్రమానికి ఎంపీడీవో వి.విజయ లక్ష్మి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,మండలములోని వెల్ఫేర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాల్లో సంతోషం కోసమే

# ముఖ్యమంత్రి కొత్త పథకం అమలు చేశారు : ప్రత్తిపాటి

- స్త్రీ శక్తి పథకం వల్ల మహిళలు పొందుతున్న సంతోషం కంటే రెట్టింపు సంతోషం డ్రైవర్లు పొందాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచన
-గత ప్రభుత్వం రూ.30వేలకు పెంచిన గ్రీన్ ట్యాక్స్ ను కూటమిప్రభుత్వం రూ.3వేలకు తగ్గించింది.
-ఆటో డ్రైవర్లు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలి : ప్రత్తిపాటి
-ఆటోడ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించి, డ్రైవర్లతో కలిసి మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వయంగా ఆటో నడిపిన మాజీమంత్రి ప్రత్తిపాటి.











**చిలకలూరిపేట అక్టోబర్ 4 లక్ష్యం న్యూస్**

మేనిఫెస్టో హామీ కాకపోయినా, తమ ప్రభుత్వంలో ఎవరూ నష్టపోకూడదన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు అండగా నిలిచి 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి శ్రీకారం చుట్టారని, ఈ ఒక్కరోజే 2,90,669 మందికి రూ.436 కోట్లు అందచేసి సరికొత్త చరిత్ర సృష్టించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం పట్టణంలో డ్రైవర్ల సమక్షంలో 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి వారితో కలిసి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం 300 ఆటోలతో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో స్వయంగా ఆటోనడిపిన ప్రత్తిపాటి.. ప్రజల్ని ఉత్సాహపరిచి, వారిని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం పెంచిన గ్రీన్ ట్యాక్స్ ను కూటమిప్రభుత్వం రూ.3వేలకు తగ్గించింది. తమను గుర్తించి.. తమ కుటుంబాలను కూటమిప్రభుత్వం ఆదుకోవడంపై ఆటో డ్రైవర్లు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి అందించే రూ.15వేల ఆర్థిక సాయంతో పాటు, సూపర్ - 6 పథకాలు కూడా వారి కుటుంబాలకు ఎంతగానో దోహదపడుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. పల్నాడు జిల్లాలో 8,884 మంది డ్రైవర్ / యజమానులకు రూ.13.32 కోట్ల మేర ప్రభుత్వ సాయం అందనుందన్నారు. చిలకలూరిపేటలో 1189 మందిని పథకానికి ఎంపికచేసి, రూ.1కోటి69లక్షల35వేలు అందించారు. పథకం సద్వినియోగం చేసుకుంటున్న డ్రైవర్లు, యజమానులు అందరూ కూటమిప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. గత ప్రభుత్వం డీబీటీ విధానంలో సాయం పేరుతో ప్రజల్ని వంచించిందని, బటన్ నొక్కుడు పేరుతో అరకొర సాయం చేసి, అడ్డగోలుగా ప్రజల్ని దోచేసిందన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.10వేలు ఇచ్చి, రోడ్ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్, పోలీస్, మరియు రవాణా శాఖ ఫైన్లతో వారిని అడ్డగోలుగా దోచేసిందన్నారు. గత ప్రభుత్వం రూ.30వేలకు పెంచిన గ్రీన్ ట్యాక్స్ ను, కూటమిప్రభుత్వం రూ.3 వేలకు తగ్గించిందన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వం కచ్చితంగా న్యాయం చేస్తుందన్న ప్రత్తిపాటి.. పథకం పొందాలనుకునే వారు తమ వివరాలను ప్రభుత్వం నిర్వహించే గ్రీవెన్స్ లో నమోదు చేసుకోవచ్చన్నారు.

**దుష్ప్రచారంతోనే వారి కడుపు నిండుతుంది..**

ప్రజల ముఖాల్లో కనిపించే సంతోషంతో చంద్రబాబు సంతృప్తి పడితే.. ప్రజల్ని ఏమార్చి, వారిని రెచ్చగొట్టేలా చేసే దుష్ప్రచారంతోనే వైసీపీనేతల కడుపు నిండుతుందని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీనేతలు తమ అవినీతి మీడియాలో, కూలీల్ని పెట్టుకున్న సోషల్ మీడియాలో కావాలనే ప్రజాప్రభుత్వంపై దుష్ప్రచారం చేయిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబుపై విషం చిమ్మితేనే వారి మనసు కుదుటపడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజల్లోని ప్రతి వర్గం సంతోషం కోసం పనిచేసే ప్రభుత్వాన్ని విమర్శించే ముందు, తాము ఎంతగా ప్రజలకు దూరమవుతున్నారో కూడా వైసీపీ నేతలు గ్రహించాలన్నారు. గత ప్రభుత్వం కేవలం ప్రచారానికి మాత్రమే వాడుకొని, డ్రైవర్లను వంచించిందన్నారు. 2.60 లక్షల మందికి రూ.10ల చొప్పున ఇచ్చినట్టు ప్రచారం చేసుకొని, సగం మందికి మాత్రమే వైసీపీప్రభుత్వం ఆర్థిక సాయం అందించిందన్నారు. అలా ఇచ్చినదానికి మూడురెట్లు మరలా డ్రైవర్ల నుంచి వివిధ రూపాల్లో దండుకుందన్నారు.

**చంద్రబాబు పథకాలు భవిష్యత్ లో దేశానికే మార్గదర్శకంగా నిలుస్తాయి..**

పనిచేసే ప్రభుత్వానికి, మాటలతో, అవినీతితో తమను మోసగించిన ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలకు ఇప్పటికే గ్రహించారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. చంద్రబాబు ఆలోచనలు... దార్శనికత ఎలాగైతే దేశానికి దిక్సూచిగా నిలిచిందో, ఆయన పథకాలు కూడా భవిష్యత్ లో అనేక రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్రతి ఆటో డ్రైవర్ తమకు జరిగిన మేలుతో పాటు, ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు టిడ్కో ఇళ్లు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తానని, అవసరమైతే ప్రభుత్వంతో మాట్లాడి వారికి న్యాయం చేస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణ, కూటమి నాయకులు, ఎంపీడీవో లు, ఆర్టీవో అధికారులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట లో

## విజేత జువెలర్స్ వారి బంపర్ ఆఫర్





**నరసరావుపేట అక్టోబర్ 04 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట పట్టణంలో గత నాలుగు దశాబ్దాలుగా పేరుగాంచిన శ్రీ వెంకటాచలపతి జ్యువెలర్స్ అధినేత ఆత్మకూరి రాజేంద్ర ప్రసాద్ కుమారుడు ఆత్మకూరి సతీష్ కుమార్ చే పాండురంగ స్వామి వారి దేవస్థానం వద్ద నూతనముగా 2 తేదీన నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు ఇతర పెద్దలచే నూతనముగా విజేత జ్యువెలర్స్ ప్రారంభించబడినది. ఈ సందర్భంగా మజూరి, తరుగు,రాళ్ల ఖరీదు లేకుండా ఫ్లాట్ రేట్స్ లో ఆభరణాలు అమ్మబడతాయని రాజేంద్రప్రసాద్ తెలిపినారు. ఈ ఆఫర్ ను సోమవారం వరకు అనగా ఆరవ తేదీ వరకు ఉంటుందని వినియోగదారులు గమనించి చక్కటి ఆభరణాలు పొందవలెనని కోరినారు. ఈ సమావేశంలో బెస్ట్ స్టేటస్ పంపిన వారిలో నేరెళ్ల విజయలక్ష్మి కి పట్టుచీరను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి రాజేంద్రప్రసాద్, చేగు వెంకటేశ్వరరావు, ఆత్మకూరి సతీష్ కుమార్,కూరపాటి పూర్ణచంద్రరావు, పసుమర్తి శివ నాగేశ్వరరావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని

## చర్మకారుల యువత అందిపుచ్చుకోవాలి



**గుంటూరు అక్టోబర్ 4 లక్ష్యం ప్రతినిధి**

చర్మకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కేంద్రమంత్రితెమసాని చంద్రశేఖర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కందుల దుర్గేష్ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పిలుపునిచ్చారు ప్రకటించారు శనివారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన లీడ్ క్యాప్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారుకలెక్టర్ అన్సార్య కమిషనర్ శ్రీనివాసులు ఎమ్మెల్యేలు నసీర్ మాధవి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారుసభకు లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా మంత్రులు ఎమ్మెల్యేలు చర్మకారులకు వృత్తికి సంబంధించిన కంటైనర్ దుకాణాలను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జరిగిన సభలో కేంద్రమంత్రి ఇంచార్జ్ మంత్రి దుర్గేష్ వర్ల రామయ్య ఎమ్మెల్యేలు మాట్లాడారు చర్మకారుల సంక్షేమానికి నైపుణ్యాభివృద్ధికి కోటవీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు అలాగే లేట్ క్యాప్ ఆర్థిక పరిపుష్టికి చర్యలు తీసుకుంటున్నామన్నారు చర్మకారుల యువత ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు అలాగే చర్మకారులు వ్యాపారు రంగంలో ఎదిగి పారిశ్రామికవేత్తలుగా రాణించాలన్నారు గత వైసిపి ప్రభుత్వం చర్మకారుల సంక్షేమాన్ని గాలి కుదిరిందని దుయ్యబట్టారు చర్మకారులకు వృత్తిపరమైన చేయూతను అందిస్తున్నామని కేంద్రమంత్రి దుర్గేష్ టిడిపి పాలిట ప్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రకటించారు

## సీఎం చంద్రబాబు దళిత వ్యతిరేకిగా చరిత్రలో నిలిచిపోతారు

### - స్టేట్ ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ చిలకా జయపాల్

- డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్రోల్ తో తగులబెట్టిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్.

**సత్తెనపల్లి,అక్టోబర్ 4(లక్ష్యం న్యూస్):** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టిన వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి చిలకా జయపాల్ డిమాండ్ చేసారు. కూటమి సర్కారులో దళితులపై నిత్యం దాష్టీకాలే. దీనిలో భాగంగానే చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు. ఈ ఘటనకు కారణమైన టీడీపీ నేత సతీష్ నాయుడుని అరెస్టు చేయాలి. రాష్ట్రంలో దళితుల గ్రామ బహిష్కరణలు, అంబేద్కర్ విగ్రహాలకు అపచారం నిత్య కృత్యమైంది. విజయవాడ అంబేద్కర్ స్మృతివనంకు లైటింగ్ తీయించిన ఘనుడు చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని జయపాల్ విమర్శించారు. అంబేద్కర్ భావజాలాలపై టీడీపీ ఆది నుంచి విషం చిమ్ముతుందని ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకా జైపాల్ మండిపడ్డారు. దేశమంతా దసరా ఉత్సవాల్లో అమ్మవారికి పూజలు చేస్తుంటే గతంలో చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట ప్రధాన కూడలిలో అంబేద్కర్



విగ్రహం పెట్టకూడదని టిడిపి నేత సతీష్ నాయుడు అడ్డుకున్నారు. అయినా స్థానికంగా ఉన్న దళితులు ధైర్యంగా ముందుకు వచ్చి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకున్నారు. దీనిని ఓర్వలేక సతీష్ నాయుడు,అతని అనుచరులే అర్ధరాత్రి సమయంలో ఈ విగ్రహానికి నిప్పు పెట్టారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడ్డాక దళితులపై జరుగుతున్న దాడులు, దాష్టీకాల కొనసాగింపులో భాగంగానే ఈ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం దగ్ధం చేశారు. వెదురుకుప్పం మండలంలో దళితుల ఆత్మగౌరవాన్ని సమూలంగా పెకిలించి వేసే కార్యక్రమాలకు పచ్చమూకలు శ్రీకారం చుట్టాయి. మొదటినుంచి చంద్రబాబు దళిత వ్యతిరేకే,2014-2019 చంద్రబాబు హయాంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో రాజధాని నడిబొడ్డున 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తానని శంకుస్థాపన చేసి మోసం చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు. ఇందుకోసం కేటాయించిన నిధులన్నీ ఇతర అవసరాలకు మళ్ళించారు. దళితుల ఆత్మగౌరవం నిలబెట్టడానికి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున దాదాపు 2000 కోట్ల విలువైన స్థలంలో,సుమారు 450 కోట్లు పెట్టి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించడం జరిగింది, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర రాజధాని నడిబొడ్డున వున్న అంబేద్కర్ విగ్రహాన్ని చూసి తట్టుకోలేక ఆ విగ్రహం ఏర్పాటు స్మృతివనంలో లైటింగ్ తీసివేసిన ఘనుడు చంద్రబాబు నాయుడు. ఇలాంటి ఘటనలు జరుగకుండా కూటమి ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, దళితుల ఆత్మగౌరవం దెబ్బతినకుండా చూడాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

## కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు జన్మదినోత్సం





సందర్భంగా కంచికచర్ల పట్టణ 5 వ వార్డు సభ్యుడు గూడవల్లి గణేష్ ఆధ్వర్యంలో కంచికచర్ల పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు పంచాయతీ సిబ్బందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు కోగంటి బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

## మిర్చియార్డ్ మాజీ డైరెక్టర్ పావులూరి వీరయ్య చౌదరిని పరామర్శించినప్రత్తిపాటి.



**చిలకలూరిపేట అక్టోబర్ 4 లక్ష్యం న్యూస్**

గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, మిర్చియార్డ్ మాజీ డైరెక్టర్ పావులూరి వీరయ్య చౌదరి గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతున్న కారణంగా వారింటికి వెళ్లి వారిని పరామర్శించి, ముఖ్యమంత్రి సహాయానిధి నుంచి వారికి వచ్చిన 7లక్షల రూపాయల చెక్కును మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావువీరయ్యకి అందచేశారు. ప్రత్తిపాటి కుమార్తె డాక్టర్ స్వాతి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టిడిపి కరీముల్లా, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, ప్రత్తిపాటి వెంట ఉన్నారు.

## మైలవరం నియోజకవర్గంలో 2,724 మంది ఆటోడ్రైవర్లకు రూ.4.08కోట్లు.వసంత

- ఆటో డ్రైవర్ల అనుహ్యస్పందన...విజయవంతమైన ర్యాలీ.
- మైలవరంలో కదంతొక్కిన ఆటో కార్మికులు.
- దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ, పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నడిపిస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మైలవరంలో శనివారం నిర్వహించిన ర్యాలీకి ఆటో డ్రైవర్ల నుంచి అనుహ్యస్పందన లభించింది. మైలవరంలోని బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కార్యాలయం (తెలుగుదేశం పార్టీ కార్యాలయం) నుంచి నూజివీడు డౌన్ సెంటర్ వరకు రెండు కిలోమీటర్లకు పైగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆటోవాలాలతో పాటు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వయంగా ఆటో నడిపి అందరినీ ఉత్సాహ పరిచారు. అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధాని మోడీ , సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 'ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు అనంతపురం సభలో ప్రకటించిన విధంగా 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం అమలు చేశారు.



## నందిగామలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఘనంగా ప్రారంభం






నందిగామ పట్టణంలో "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య గారు మాట్లాడుతూ %-% "కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం. రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల ఊబిలో ఉన్నా కూడా ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమం పట్ల కట్టుబడి ఉంది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ, ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా డ్రైవర్ సోదరుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తున్నాం" అని అన్నారు.నందిగామ నియోజకవర్గంలో మొత్తం 2,511 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్లు 75 లక్షలు నేరుగా ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల ఖాతాలలో జమ చేయడం జరిగినట్లు ఆమె వెల్లడించారు.ఆటో క్యాబ్ డ్రైవర్లు మాట్లాడుతూ %-% "గత ప్రభుత్వంలో ఇచ్చిన రూ.10,000 రోడ్ల గోతుల వలన ఆటో రిపేర్ల ఖర్చులకే ఆ డబ్బులు సరిపోయేవి కావు. కానీ ఇప్పుడు నిజంగా మాకు ఊరట లభించింది. ఇది చేతల ప్రభుత్వం" అని సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు రైతుపేట పార్టీ కార్యాలయం నుండి సీఎం రోడ్, గాంధీ సెంటర్, మెయిన్ సెంటర్ మీదుగా పాత బస్టాండ్ సెంటర్లోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ వరకు ఆటో ర్యాలీలో ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ సోదరులతో కలిసి ఆటోలో ప్రయాణించారు.తరువాత బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి లైవ్ ప్రసంగాన్ని ఆటో, క్యాబ్ డ్రైవర్లతో కలిసి వీక్షించారు.లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కావడంతో, డ్రైవర్లు ప్రధానమంత్రి గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ గారు, ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు."థాంక్యూ సీఎం సార్ %-% జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్" నినాదాలతో బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ మారుమోగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, వివిధ హోదాల కూటమి నేతలు, వివిధ హోదాల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్లు,టిడిపి, జనసేన కార్యకర్తలు, నాయకులు,ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, రవాణా శాఖ అధికారులు,ఎమ్మార్వో,ఎండిఓ, వివిధ హోదాల అధికారులు ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమం, క్షేమమే తమ లక్ష్యం




### - ఆటో డ్రైవర్లకు
### సొంత ఖర్చులతో ప్రమాద బీమా

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందించే చేయూతతో పాటు తనవంతుగా ఆటో డ్రైవర్లకు సంక్షేమం, క్షేమం కోసం పాటు పడతానని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. ఎన్నికల హామీలో భాగంగా ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం వాహన మిత్ర పథకం అమలు చేసి, వారి ఖాతాలో నగదు జమ చేసిన సందర్భంగా శనివారం నియోజకవర్గ ఆటో డ్రైవర్లు పట్టణంలో నిర్వహించిన ఆటో ర్యాలీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ ర్యాలీ శ్రీశైలం రోడ్ లోని శ్రీ పెద్ద ఆంజనేయస్వామి ఆలయం నుంచి స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వరకు సాగింది. అనంతరం మానుకొండ కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని, వాహన మిత్ర పథకం ద్వారా 1277 మంది ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం విడుదల చేసిన రూ. 15 వేల చొప్పున రూ. కోటి, 91 లక్ష, 55 వేల నగదు చెక్కులు ఆయన వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో వాహన మిత్ర పథకం ద్వారా 2 లక్షల 61 వేల 516 మందికి రూ. 10 వేల చొప్పున రూ. 261.51 కోట్లు ఖర్చు చేయగా, చంద్రబాబు గారి హయంలో 2 లక్షల 90 వేల 669 మందికి రూ. 15 వేల చొప్పున మొత్తం రూ. 436 కోట్లు ఖర్చు చేస్తుందని వివరించారు. అలానే రూ. 174.5 కోట్లు వారి సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందని చెప్పుకొచ్చారు. ఆటో డ్రైవర్లకు సొంత ఖర్చులతో ప్రమాద బీమా, సంక్షేమ నిధిమాచర్ల నియోజకవర్గంలో ఎంత మంది ఆటో డ్రైవర్లు ఉంటే అంతమందికీ తన సొంత ఖర్చులతో ప్రమాద బీమా రుసుము చెల్లిస్తానని ఎమ్మెల్యే జూలకంటి హామీ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ఆటో డ్రైవర్ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఆ బాధిత కుటుంబాల సంరక్షణ కోసం ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. అలానే ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఏదైనా కష్టం వస్తే నియోజకవర్గ స్థాయిలో ఒక సహాయ నిధి ఏర్పాటు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటారని మాటిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మీ కుటుంబాలకే కాకుండా పక్క వారికి కూడా ప్రమాదకరమేనని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రేకింగ్ ఇన్స్‌పెక్టర్ శేషిరెడ్డి, మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమర దుర్గారావు, పార్టీ సీనియర్ నాయకులు పంగులూరు అంజయ్య, కళ్ళం రామాంజనేయరెడ్డి, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, మద్దికపు చిన్న వెంకటరామిరెడ్డి, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మిత్ర అమలు కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి

# ఆటో డ్రైవర్ల కోసం
# ఉబర్ తరహా యాప్

**(మొదటిపేజీ తరువాయి )**
వాళ్లు రాజకీయానికి పనికిరారు. ఇలాంటి దుష్టశక్తులు రాకుండా, ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవాలి. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు. గుజరాత్ లో 25ఏళ్లుగా ఉన్న సుస్థిర పాలనను స్ఫూర్తిగా తీసుకోవాలి. కేంద్రంలో 15ఏళ్లుగా ఎన్డీఏ ఉన్నందునే ప్రజల కష్టాలు తీరాయి. వైకుంఠపాళీ వల్ల రాష్ట్రానికి ఇబ్బందులేఅందుకే అలాంటి వారి పాలన మనకు వద్దు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి. 16 నెలల కాలంలో వ్యవస్థలను గాడిలో పెట్టాం. సంపద సృష్టించి పేదలకు పంచుతూ సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గతంలో మాదిరిగా పరదాలు కట్టుకుని రాలేదు... ఆటోలో దర్జాగా వచ్చాం. 2024లో జరిగిన ఎన్నికలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఈ స్ట్రైక్ రేట్ ఇంకా పెరగాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**కష్ట, సుఖాలు తెలుసుకుంటూ ఆటోలో ప్రయాణం...**

సీఎం చంద్రబాబు తన నివాసం నుంచి సభా ప్రాంగణం వరకు ఆటోలో ప్రయాణించారు. సుమారు 14 కిలోమీటర్ల దూరం సీఎం ఆటోలో ప్రయాణించారు. ముఖ్యమంత్రితో పాటు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ వేర్వేరుగా ఆటోల్లో ప్రయాణించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మాధవ్ ఆటోల్లో ప్రయాణించారు. వారి కుటుంబ స్థితిగతులను నేతలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రోజుకు 10 నుంచి 12 గంటల పాటు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నామని సీఎం అడిగిన ఓ ప్రశ్నకు ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ సమాధానమిచ్చారు. ఆటో ద్వారా ప్రజలను, ప్రయాణికుల్ని గమ్య స్థానాలకు చేరుస్తూ చేస్తున్న సేవ అభినందనీయమని సీఎం బదులిచ్చారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని సీఎం హామీ ఇచ్చారు. తల్లికి వందనం, దీపం-2.0 వంటి పథకాలు అందాయా..., రేషన్ ద్వారా బియ్యం తీసుకుంటున్నారా అని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అలాగే పిల్లలను చక్కగా చదివించుకోవాలని... పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంచేలా చూడాలని ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ దంపతులకు సీఎం సూచించారు. ఆటోల్లో వెళ్తున్న చంద్రబాబును, ఇతర నేతలను చూసి ప్రజలు సంతోషంతో కేరింతలు కొట్టారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ నేతలు ముందుకు కదిలారు. ప్రకాశం బ్యారేజీ నుంచి కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, ముత్యాలంపాడు గవర్నమెంటు ప్రెస్ మీదుగా సీఎం సహా ఇతర నేతలు ఆటోల్లో ప్రయాణించారు. ఆటోల్లో సభా ప్రాంగణానికి చేరుకోగానే ప్రయాణానికి సంబంధించిన డబ్బులను ఆటో డ్రైవర్లకు చంద్రబాబు, ఇతర నేతలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమ, రవాణ శాఖ ఉన్నతాధికారులు సహా స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## నగరంలో అట్టహాసంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించిన కేంద్రమంత్రి



**గుంటూరు అక్టోబర్ 4 లక్ష్యం ప్రతినిధి**
సీఎం చంద్రబాబు అందిస్తున్న ఆర్థిక చేయూతను ఆటోడ్రైవర్లంతా అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,ఇంచార్జ్ మంత్రి కందుల దుర్గేష్ ,ఎమ్మెల్యేలు నజీర్, మాధవి పిలుపునిచ్చారు. నగరంలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆటో డ్రైవర్లతో ర్యాలీ సాగించారు. ఈ సందర్భంగా పెమ్మసాని, దుర్గేష్ ,నజీర్, మాధవి మాట్లాడారు. ఆటో డ్రైవర్ల మాదిరిగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఆటో ఎక్కిన కుటుంబాన్ని డ్రైవరు ఎలా సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చుతాడో అలాగే రాష్ట్ర ప్రజల భద్రతకు, అభివృద్ధికి చంద్రబాబు పాటుపడుతున్నారని వెల్లడించారు ,ఆటో డ్రైవర్లకు విశ్రాంతి షెడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు .గత ప్రభుత్వ హాయంలో 15000 రూపాయలు ఇచ్చినప్పటికీ రోడ్లన్నీ గోతులమయం కావడంతో డ్రైవర్ల వాహనాలు మరమ్మతులకు గురై నష్టపోయారన్నారు. నేడు ట్రాఫిక్ ,ఆర్టీవో శాఖల నుండి ఆటో డ్రైవర్లకు వేధింపులు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు .రాష్ట్రంలో సంక్షేమ రంగానికి 60 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానీ దేనని కేంద్రమంత్రిపెమ్మసాని, రాష్ట్ర మంత్రి దుర్గేష్ ఎమ్మెల్యేలు నజీర్. మాధవి ప్రకటించారు. ఆటో డ్రైవర్లతో ఆత్మీయంగా మమేకమయ్యారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలుగు తమ్ముళ్లు



కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి సత్యనారాయణ బాబు పుట్టినరోజు సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపినటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన - జిల్లా జడ్జి జి .గోపి




జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆయన నందిగామ సబ్ జైల్ నీ సందర్శించారు జైలు పరిసర ప్రాంతమును తనిఖీ చేసి ఖైదీల వివరాలు వారికి అందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వేచ్ఛ జీవితంలోకి రావాలి ఈ విషయంలో జిల్లా సేవాధికారి సంస్థ మరియు మండల న్యాయ సేవాధికారం సంస్థ కృషి చేస్తుందన్నారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య సీనియర్ సివిల్ జడ్జి వి . సత్యలక్ష్మీ ప్రసన్న జూనియర్ సివిల్ జడ్జీలు షేక్ రియాజ్ జి.వందన లీగల్ ఎయిడ్ న్యాయవాది షేక్ ఆజాద్ జైల్ సూపర్నెంట్ సిహెచ్ సీతారామారావు పాల్గొన్నారు

## రూ. 10వేలు సాయం అందజేత


సాయం అందిస్తు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
మాచర్ల పట్టణం 25వ వార్డుకు చెందిన నట్టువ శేఖర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శేఖర్ పరామర్శించి, మెరుగైన వైద్యం కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలానే అనారోగ్యంతో బాధపడుతున్న 15వ వార్డులో నివాసం ఉండే సీనియర్ నాయకుడు చుండూరి వెంకట రోశయ్య గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బోయ రఘురామిరెడ్డి, పోలా శ్రీనివాసరావు, తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 8 న ఎస్ జి ఎఫ్
## దెందులూరు మండల స్థాయి క్రీడా ఎంపికలు



**దెందులూరు అక్టోబర్4:(లక్ష్యం)**
దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈనెల 8వ తేదీ బుధవారం ఎస్ జి ఎఫ్ మండల స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎ వి ఎన్ వి ప్రసాద్ తెలిపారు, కబడ్డీ,కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్,యోగ, మరియు అథ్లెటిక్స్ తదితర విభాగాల్లో అండర్ 14 బాలురు మరియు బాలికలు అండర్ 17 బాలురు మరియు బాలికలకు నిర్వహించబడుతాయి,ఈ సందర్భంగా మండల పిడి లు పి ఈ టీ లతో కొవ్వలి హైస్కూల్లో మండల కోఆర్డినేటర్ జి. శ్రీనివాసరావు ఆధ్వర్యాన సమావేశం నిర్వహించి ఏర్పాట్లకు సమాయత్తమవుతున్నట్లు ఎంఈఓ తెలిపారు.

## మేము సైతం అంటూ చేయూతనిచ్చిన గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2000 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు.



**దెందులూరు అక్టోబర్ 4 (లక్ష్యం)**

ఇటీవల కాలంలో గోపన్నపాలెం పంచాయతీ, మసీదుపాడు గ్రామం చెందిన కె సువర్ణ రాజు అనారోగ్యం కారణంగా చనిపోవడం జరిగింది . మిత్రుడు సువర్ణ రాజు ఆసుపత్రిలో ఉన్న సమయంలో వైద్య నిమిత్తం 56,000/- 10వ తరగతి మిత్రులు అందరు తమవంతు ఆర్థిక సహాయం చేసి వైద్య నిమిత్త అందించడం జరిగింది. మిత్రుడు సువర్ణ రాజు తన తల్లికి ఒకే కుమారుడు అవ్వటం వల్ల తల్లి అవస్థలు చూడలేక సువర్ణ రాజు మిత్రులు మరొకసారి మానవత్వంతో 25 కేజీల బియ్యం, ఒక నెలకు సరిపడా సరుకులు, కొద్ది మొత్తం ఆర్థిక సహాయం, అందజేసి మేము ఉన్నాము అంటూ చేయూతనిచ్చారు.

## ప్రతి ఒక్కరికి సమాచారమివ్వండి
### ప్రతి ఒక్కరు సహకరించండి ప్రతి సమస్య వేగంగా పరిష్కారం చేసుకోండి
### తహశీల్దార్

**రాజుపాలెం అక్టోబర్ 4 లక్ష్యం న్యూస్:**

గ్రామంలో పొలాలు ఉన్న ప్రతి ఒక్కరికి సమాచారం అందించాలని, అలాగే ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారా వేగంగా మీ అందరి సమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రాజుపాలెం గ్రామంలో రీ సర్వే గ్రామసభ శనివారం నిర్వహించారు తహశీల్దార్ గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏ పథకమైనా గ్రామస్థుల పూర్తిగా సహకరిస్తేనే విజయవంతం అవుతుందని తెలిపారు. సుమారు 120 యేళ్ళ క్రితం బ్రిటీష్ వాళ్ళు చేసిన సర్వే విధి విధానాలు నేటికీ పాటిస్తున్నామని, కాలం చెల్లిన పద్ధతులు వల్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అందుకే ప్రభుత్వం నూతన విధానాన్ని తీసుకొచ్చి రీ సర్వే నిర్వహిస్తుందని తెలిపారు. ఈ రీ సర్వేలో పొలం ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని, ప్రతి ఒక్కరు వారి పొలం హద్దుదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరి హద్దుదారులకు వారు సమాచారం ఇవ్వడం వల్ల త్వరితగతిన వివాదాలు అపోహలు లేకుండా, సర్వే పూర్తవుతుందిని తెలియజేశారు. రాజుపాలెం రెవిన్యూ పరిధిలో సుమారు 2600 ఎకరాల భూమి ఉందని అందరూ సహకరిస్తేనే త్వరగా రీ సర్వే పూర్తవుతుందని పేర్కొన్నారు. సర్వే సమయంలో మీ భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో ను గ్రామ రెవిన్యూ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ రీ సర్వే అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు.

**వారసత్వ భూముల వివాదాలను పరిష్కరించండి: సర్పంచ్ అశోక్**

గ్రామంలో 70% భూములు వారసత్వంగా తాతముత్తాతల నుండి సంక్రమించిన భూములే ఉన్నాయని, వారికి ఎలాంటి డాక్యుమెంట్లు ఉండవని, అలాంటి వారిని ఇబ్బంది పెట్టకుండా రీ సర్వే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిని స్వీకరించిన తహశీల్దార్ గారు సానుకూలంగా స్పందించి పెద్దలు, హద్దుదారుల నుండి సమాచారం తీసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభలో కూటమి నాయకులు బ్రాహ్మణపల్లి సర్పంచ్ బిట్ర రాజశేఖర్, పగడాల శ్రీనివాసరావు, చౌక్కా మల్లికార్జునరావు, కేదారి రమేష్, కొజ్జా శ్రీనివాసరావు, గుడారి గంగారావు, గుర్రాల జగన్, తమటం వీరయ్య, ఇర్ల కోటేశ్వరరావు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యతరగతి ఉన్నతి కోసమే జీఎస్టీ తగ్గింపు




**వెల్దుర్తి : అక్టోబర్ 04 శనివారం (లక్ష్యం న్యూస్)**

మధ్యతరగతి కుటుంబాల ఉన్నతి కోసమే కేంద్రం అనేక ఉత్పత్తులపై జీఎస్టీని ఎత్తివేసిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారం మండల పరిధిలోని మండాది గ్రామంలో పిడుగురాళ్ల కమర్షియల్ టాక్స్ కమిషనర్ నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో కేంద్ర కుదించిన జీఎస్టీపై గ్రామ ప్రజలకు కల్పించేందుకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన, అనగారిన వర్గాల కోసం కేంద్రం, ఏపీలోని కూటమి ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీడీవో ప్రసాద్, మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ ను కలిసిన జాలయ్య కాలనీవాసులు




**చిలకలూరిపేట అక్టోబర్ 4 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని ఆరో వార్డు సి ఆర్ కాలనీలోని పార్కు వద్ద నుండి జాలయ్య కాలనీకి వెళ్లే రోడ్డు అద్వానంగా ఉందని నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని వర్షాకాలంలో చెరువులను తలపిస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబును కలవగా ఆయన స్పందించి శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను త్వరలో పరిష్కరిస్తానని అన్నారు. రోడ్డు మీద నడవడానికి కూడా ఇబ్బందిగా చెట్లు రోడ్డు మీదకు వస్తున్నాయని తెలపగా జెసిబి ని పంపించి చెట్లు తొలగిస్తామని చెప్పారు. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు. కాలనీవాసులు లింగాల శంకర్, సంజీవని బాబు, బాజీ రెడ్డి ఆంజనేయులు అంజావతి సామ్రాజ్యం శీను సరళ దేవి పెద్దన్న నాగబాబు మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు ని కలిసిన వారిలో ఉన్నారు.

## డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేసినందుకు వైస్సార్సీపీ హిట్ లిస్ట్ లోకి నన్ను చేర్చారు..
### అధికారిక ట్విట్టర్ ఖాతాలో బెదిరిస్తూ నాపై పోస్ట్... రావు సుబ్రహ్మణ్యం,

**చిలకలూరిపేట అక్టోబర్ 4 లక్ష్యం న్యూస్**

నవతరం పార్టీ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశం జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ న్యాయం చేయకపోగా డిజిటల్ బుక్ నిర్వహణ సంస్థ అయినటువంటి వైస్సార్సీపీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో బెదిరింపులు చేస్తూ నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం పేరుతో పోస్ట్ పెట్టడం తనని ఎంతో బాధించి నట్లు సుబ్రహ్మణ్యం అన్నారు.విడదల రజిని ఎటువంటి తప్పు చేయలేదు అని జగన్ సమర్ధించడం సరికాదని,దాడి చేసిన వ్యక్తి జగన్,రజనితో కలసి దిగిన ఫోటో మీడియా సమావేశంలో విడుదల చేశారు.కూటమికి మద్దత్తు ఇచ్చిన మాట వాస్తవం అని, జగన్ హయాంలో జరిగిన దాడులు చూసే కూటమికి మద్దత్తు ఇచ్చామని తెలిపారు. అధికారం లో లేనప్పుడే ఇలాంటి బెదిరింపులు చేస్తే రేపు జగన్ అధికారం లోకి వస్తే ఎలావుంటుందో ఊహించుకుంటేనే భయం వేస్తుంది అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హెూమ్ మంత్రి అనిత వైస్సార్సీపీ బెదిరింపులు చేస్తూ పెట్టిన ట్వీట్ గమనించి నాకు తగిన భద్రత కల్పించాలని రావు సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.డిజిటల్ బుక్ లో సామాన్య ప్రజలకు న్యాయం జరగదని, కేవలం విడదల రజిని వంటి వైస్సార్సీపీ నేతలకు మాత్రమే న్యాయం జరుగుతుంది అని తెలిపారు.




# నరసరావుపేటలో మెగా ఆటో ర్యాలి








- ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం
- ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న నర్సరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు
- నరసరావుపేట నియోజకవర్గం ఆటో డ్రైవర్లకు 1577 మంది లబ్ధిదారులకు 2 కోట్లు36 లక్షలు 55000 వేల రూపాయలు ఈరోజు 12:30 గంటలకు వారి అకౌంట్లో పడటం జరిగింది

**నరసరావుపేట అక్టోబర్ 04 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పట్టణంలో ఆటో డ్రైవర్గా మారి ఆటో డ్రైవర్లు తో కలసి ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల కోసం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం గురించి వివరించారు.ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15,000 ఆర్థిక సహాయం అందజేయడానికి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబిటీ) ద్వారా నిధులు జమ చేయనున్నాము, అని ఆయన తెలిపారు. "మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈ పథకం ద్వారా రూ.435 కోట్లతో డ్రైవర్లకు వాహన నిర్వహణ, బీమా, ఫిట్నెస్ సర్టిఫికెట్ వంటి ఖర్చులకు ఉపశమనం కల్పించనున్నాం. గత వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.10,000 నుంచి రూ.12,000 వరకు ఇచ్చింది, కానీ మేము దీన్ని రూ.15,000కి పెంచాము. ఇది మా మ్యానిఫెస్టో వాగ్దానాల్లో భాగం," అని డాక్టర్ అరవింద బాబు పేర్కొన్నారు. పేదల సేవ కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ పథకం ద్వారా డ్రైవర్ల ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది, అని ఆయన ఉద్ఘాటించారు. పల్నాడు జిల్లా విషయానికొస్తే, మా జిల్లాలో దాదాపు 12,000 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఉన్నారు. వీరిలో 10,500 మంది ఈ పథకానికి అర్హులుగా ఉన్నారు, వీరికి రూ.15.75 కోట్లు జమ కానున్నాయి. నరసరావుపేట మండలంలో 4,500 మంది దరఖాస్తు చేసుకోగా, కొందరు డ్రైవింగ్ లైసెన్స్ అప్డేట్ సమస్యల కారణంగా తిరస్కరించబడ్డారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు వార్డ్ సచివాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం, అని ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల లోపాలు, ఇంధన ధరల పెరుగుదల, ఫ్రీ బస్ స్కీమ్ వల్ల ఆదాయం 20-25% తగ్గడం వంటి సవాళ్లను డ్రైవర్లు ఎదుర్కొంటున్నారు. ఈ ఆర్థిక సహాయం దసరా పండుగ సమయంలో వారికి ఊరట కల్పిస్తుంది, అని డాక్టర్ అరవింద బాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది డ్రైవర్లలో 60% మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందినవారు ఉన్నారు. వీరందరికీ ఈ పథకం ద్వారా రూ.435 కోట్లు అందనున్నాయి, అని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి 'సూపర్ సిక్స్' కార్యక్రమాల్లో భాగంగా ఈ పథకం మరో మైలురాయి. డ్రైవర్లు తమ ఆధార్, ఆర్సి బుక్, డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను సరిగ్గా అప్లోడ్ చేసుకోవాలని కోరుతున్నాం. ఈ పథకం గ్రామీణ జిల్లాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకొస్తుందని నమ్ముతున్నాం," అని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, నర్సరావుపేట ఆర్డీవో మధులత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మా రెడ్డి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు గుప్తా, విజయ్ కుమార్ గట్టుపల్లి సత్యనారాయణ , మార్కెట్ యార్డ్ చైర్మన్ పోనాటి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, కల్చరల్ డైరెక్టు విశ్వేశ్వర రావు, ఆర్టీవో బ్రేక్ ఇన్స్పెక్టర్ బిజెపి జిల్లా అధ్యక్షులు శశిధర్, రామకృష్ణ, జనసేన వీర మహిళ సుబ్బమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆటో డ్రైవర్లు ఆక్సి డ్రైవర్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం

### పండగ వాతావరణం జరుపుకుంటున్న డ్రైవర్లు.

**చిలకలూరిపేట అక్టోబర్ 4 లక్ష్యం న్యూస్**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మాజీ మంత్రి శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో గల ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్ ,మోటర్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 15000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. వారి అభిమానంతో శాసనసభ్యులు పుల్లారావు గారు స్వయంగా ఆటో, మ్యాక్సీ క్యాబ్ ,మోటర్ క్యాబ్ లను డ్రైవింగ్ చేస్తూ రిజిస్టర్ ఆఫీస్, కృష్ణమహాల్,కళామందిర్ సెంటర్, గడియార స్తంభం, ఎమ్మార్వో ఆఫీస్ నేషనల్ హైవే మీదగా ర్యాలీ మున్సిపల్ కాంప్లెక్స్ దగ్గర ముగిసినది .పెద్ద ఎత్తున డ్రైవర్లు తమ వాహనాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాడిపత్రి జయరామిరెడ్డి , జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి ,పట్టణ ఉపాధ్యక్షులు దండా వెంకట శ్రీనివాస కుమార్, పట్టణ మాజీ అధ్యక్షులు పొత్తూరిబ్రహ్మానందం , నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు అలా శివకోటి రెడ్డి, చిలకలూరిపేట రూరల్ అధ్యక్షులు గోరంట్ల పిచ్చయ్య గారు, ఎన్డీఏ కూటమి బిజెపి , టిడిపి,జనసేన నాయకులుకార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.



## జనసేన బలోపేతంపై బాలశౌరి సమీక్ష

### స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు సూచన

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మాచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం జనసేన సభ్యులు వల్లభనేని బాలశౌరి వ్యక్తిగత పనుల నిమిత్తం శనివారం మాచర్లకు విచ్చేశారు. పట్టణంలోని కె.సి.పి. గెస్ట్ హౌస్లో ఆయన బస చేశారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ జనసేన నాయకులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాచర్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బుసా రామాంజనేయులు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి పులి హరి, మాచర్ల పట్టణ జనసేన నాయకులు, ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు తదితరులు బాలశౌరితో భేటీ అయ్యారు. వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి, బలోపేతంపై నాయకులతో చర్చించారు. ముఖ్యంగా రాబోయే స్థానిక ఎన్నికలకు జనసేన పార్టీ సంసిద్ధంగా ఉండాలని, ఎన్నికల బరిలో పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం, పార్టీ శ్రేణులు వల్లభనేని బాలశౌరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల అధ్యక్షులు సాంబశివరావు, వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య, కారంపూడి మండల అధ్యక్షులతో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### భూ భారతితో సీలింగ్ భూముల

# సమస్యకు పరిష్కారం

**నల్గొండ, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్**

సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల రైతులు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభించబోతుంది. వారు ఎదుర్కొంటున్న సీలింగ్ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ధరణి పోర్టల్ వల్ల వచ్చిన చిక్కులు తొలగిపోనున్నాయి. దాదాపు 3 వేల ఎకరాల భూమి రైతుల చేతుల్లోకి రానుంది. ధరణి పోర్టల్ వల్ల తలెత్తిన సమస్యకు భూభారతి చట్టంతో పరిష్కారం లభించడమే కాక.. రైతులకు పట్టాలు వచ్చేందుకు మార్గం సుగమం అయ్యింది.ధరణి పోర్టల్ వచ్చాక సూర్యాపేట జిల్లా, నూతనకల్, మద్దిరాల మండలాల్లోని పలు సర్వే నంబర్లలో ఉన్న 1800 ఎకరాల భూములతో పాటుగా మరో 1200 ఎకరాల భూములను సైతం ధరణి పోర్టల్‌లో సీలింగ్ కింద నమోదు చేశారు. దీంతో రెండు మండలాల్లోని 9 గ్రామాల్లో ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులు.. చాలా సంవత్సరాల నుంచి రైతు బంధు, క్రాప్ లోన్లు అందక ఇబ్బంది పడ్డారు. వీటిల్లో 1,842 ఎకరాల భూమి కేవలం ముగ్గురి పేరు మీదే ఉంది.నిజాం కాలలో ఎర్రబాడు దొరగా పేరు పొందిన జెన్నారెడ్డి ప్రతాపరెడ్డికి.. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో లక్షన్నర ఎకరాల భూమి ఉండేది. అయితే తెలంగాణ సాయుధ పోరాట సమయంలో జెన్నారెడ్డికి చెందిన వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచారు. అలానే 1972లో భూసంస్కరణలు అమల్లోకి రావడంతో.. చట్ట ప్రకారం ఆ కుటుంబం వద్ద ఉండాల్సిన భూములు మాత్రమే ఉన్నాయి. మిగిలిన భూములన్ని రైతులకు పంచారు.అయితే అప్పటి రెవెన్యూ రికార్డుల్లో.. పట్టాదారు కాలమ్‌లో ప్రతాపరెడ్డి భార్య, కొడుకుల పేర్లు రాగా.. కాస్తుదారు కాలమ్‌లో మాత్రం ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతుల పేర్లు వచ్చాయి. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఈ రైతులు సాగు చేసుకుంటున్న భూములు సీలింగ్ కిందకు పోయాయి. కారణం.. ధరణి పోర్టల్‌లో కాస్తుదారుల పేర్లు తొలగించారు.కేవలం ఈ భూములకు పట్టాదారులుగా ప్రతాపరెడ్డి కొడుకులు శ్యాంసుందర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఆయన భార్య సుభద్రమ్మ పేర్లు వచ్చాయి. ఇక వీరిలో కూడా ఒక్క శ్యాంసుందర్‌రెడ్డి పేరు మీదనే 1,533 ఎకరాల భూమి నమోదు అయ్యింది. సుధీర్‌రెడ్డి పేరు మీద 174 ఎకరాలు, సుభద్రమ్మ పేరు మీద135 ఎకరాల భూమి రికార్డుల్లోకి ఎక్కింది.అయితే గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్‌లో ఎంజాయ్‌మెంట్ కాలం ఎత్తి వేశారు. కేవలం పట్టాదారు కాలం మాత్రమే ఉండటంతో.. ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పాస్ పుస్తకాలు లభించ లేదు. దీంతో వారు అన్ని ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. తమ సమస్యను పరిష్కరించి పాస్ బుక్కులు ఇవ్వాలంటూ అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయింది.అయితే వీరి సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి ద్వారా పరిష్కారం లభించింది. భూభారతిలో ఎంజాయ్మెంట్ కాలమ్‌ను పునరుద్ధరించారు. దీంతో ఈ మండలాల రైతులకు పట్టాలు ఇచ్చేందుకు అవకాశం లభించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం నుంచి నూతనకల్, మద్దిరాల మండలాల్లో సర్వే చేపట్టనున్నారు. ఇందుకోసం మొత్తం 16 టీంలను ఏర్పాటు చేశారు. ఒక్కో మండలంలో8 టీమ్‌లు 45 రోజుల పాటు సర్వే చేయనున్నాయి. సర్వే ముగిసిన తర్వాత ఈ మూడు వేల ఎకరాల భూములను రెగ్యులరైజ్ చేసి.. ఆ తర్వాత అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు అందజేయనున్నారు.

# 420 కోట్లు తాగేశారు

**హైదరాబాద్, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్**

తెలంగాణలో బతుకమ్మ, దసరా పెద్ద పండుగలు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ ఆడిన తర్వాత ఒకరోజు గ్యాప్ తో దసరా వస్తుంది. కొన్ని సందర్భాలలో రెండు రోజుల గ్యాప్ వస్తుంది. అరుదైన సందర్భాలలో సద్దుల బతుకమ్మ తర్వాత మరుసటి రోజు దసరా నిర్వహిస్తుంటారు. దసరా అనేది తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ. ఈ పండుగకు అందరి ఇళ్లల్లో సందడి వాతావరణం ఉంటుంది. పిల్లాపాపలతో కళకళలాడుతూ ఉంటుంది.దసరా రోజు విందు వినోదాలు విపరీతంగా జరుగుతూ ఉంటాయి. ప్రతి ఇంట్లోనూ మాంసాహారం ఉంటుంది. మాంసాహారం తో పాటు మద్యం.. ఇతర శీతల పానీయాలను కూడా తీసుకుంటారు.. సాధారణంగా తెలంగాణ పల్లెల్లో దసరా నాడు మద్యం విక్రయాలు అధికంగా ఉంటాయి. అయితే ఈసారి మద్యం అమ్మకాలు భారీగా జరిగినట్టు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. దసరా అక్టోబర్ 2 న రావడంతో.. ఆరోజు మద్యం దుకాణాలను మూసివేశారు. దీంతో అక్టోబర్ 1న భారీగానే మద్యం విక్రయాలు జరిగాయి. సెప్టెంబర్ 30న కూడా భారీగానే అమ్మకాలు చోటుచేసుకున్నాయి. సెప్టెంబర్ 30న దాదాపు 333 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 1న 86 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. మొత్తంగా 419 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని అధికారులు అంటున్నారు.ఈసారి స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల కావడం.. చాలామంది ఆశావాహులు పోటీలో ఉండడంతో దసరా నాడు విందులు వినోదాలు అధికంగా జరిగాయని తెలుస్తోంది. అందువల్లే మద్యం విక్రయాలు గతంతో పోల్చి చూస్తే ఎక్కువగా జరిగాయని అధికారులు అంటున్నారు. బీర్ల విక్రయాలు అధికంగా ఉండగా.. తర్వాతి స్థానంలో విస్కీ.. తర్వాత బ్రాందీ.. ఇక మిగతా స్థానాలలో ఇతర మద్యం రకాలు ఉన్నాయి.మద్యంతోపాటు మాంసం విక్రయాలు రికార్డు స్థాయిలో జరిగాయి. గాంధీ జయంతి అయినప్పటికీ చాలామంది మాంసాన్ని వినియోగించారు. గ్రామీణ ప్రాంతాలలో గొర్రెపోతులను, మేకపోతులను వధించారు. తెలంగాణలో పెద్ద పండుగ కావడంతో పోలీసులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించారు. నగరాలు, పట్టణ ప్రాంతాలలో మాత్రమే పోలీసులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలలో మాత్రం మాంసం విక్రయాలు యధావిధి గానే సాగడం విశేషం.

# రేవంత్ పై ప్రశాంత్ కిషోర్ అక్కసు ఎందుకు

**హైదరాబాద్, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్**


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తే ఒక అర్థం ఉంది. కేటీఆర్ విమర్శలు చేస్తే దానికో పరమార్థం ఉంది. హరీష్ రావు ఆరోపణలు చేస్తే దాని వెనుక ఒక కారణం ఉంది. కానీ రేవంత్ మీద ప్రశాంత్ కిషోర్ ఆరోపణలు చేయడం.. తీవ్రస్థాయిలో మండిపడడం.. అన్నిటికంటే మించి ఓడిస్తానని శపదాలు చేయడం నిజంగా తెలంగాణ, బీహార్ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.బీహార్ లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ అనే పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనకు మాత్రమే సాధ్యమైన రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. దీనికి తోడు జాతీయ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిలలో పాల్గొంటున్నారు. తాజాగా ఓ జాతీయ న్యూస్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయన మాట్లాడారు.బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ పోటీ చేస్తోంది. మేము ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించబోతున్నాం. అధికార పార్టీ మీద.. ప్రతిపక్ష పార్టీ మీద బీహార్ ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. అటువంటి వారికి మా పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉంది. కచ్చితంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం. బీహార్ రాష్ట్రంపై ఉన్న వలస అనే ముద్రను చెరిపి వేస్తాం. మా వంతు అభివృద్ధిని చేసి చూపిస్తామని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు..ఇంటర్వ్యూ మధ్యలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు." బీహార్ ప్రజలను రేవంత్ కించపరిచి మాట్లాడారు. తెలంగాణ డిఎన్ఏ, బీహార్ రాష్ట్ర డిఎన్ఏ గురించి చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. అటువంటి వ్యక్తిని కచ్చితంగా ఓడించాలి. ఆయనను ఓడించడానికి నేను కచ్చితంగా తెలంగాణ వెళ్తాను. ఈ విషయంలో రాహుల్ గాంధీ అడ్డుపడినా ఒప్పుకోను. చివరికి నరేంద్ర మోడీ చెప్పినప్పటికీ వెనుకాడను. బీహార్ ప్రజల అస్తిత్వాన్ని దెబ్బ కొట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని" ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోలను గులాబీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నాయి. గతంలో ప్రశాంత్ కిషోర్ గులాబీ పార్టీకి పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన సలహాలను గులాబీ పార్టీ పట్టించుకోలేదు. పైగా మల్లన్న సాగర్, ఇతర ప్రాజెక్టులను ప్రశాంత్ కిషోర్ సందర్శించడం అప్పట్లో చర్చకు దారి తీసింది.

## పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన హై జాయ్ కమర్షియల్స్ ప్రొడక్షన్ నెం.1 మూవీ

శ్రావణ్ కుమార్ రాందిని హీరోగా పరిచయం చేస్తూ హై జాయ్ కమర్షియల్స్ బ్యానర్ సినిమాను నిర్మిస్తోంది. ఈ సంస్థ ప్రొడక్షన్ నెం.1 గా ఎఎఖ ఆధ్వర్యంలో నిర్మాణమవుతున్న ఈ సినిమాతో ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ దగ్గర ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసిన నాగ వ్యాస్ డైరెక్టర్ గా మారుతున్నారు. డా. చింతాడ హేమారావు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది.ఈ చిత్ర ప్రారంభోత్సవానికి ప్రముఖ యాక్టింగ్ ట్రైనర్ సత్యానంద్ అతిథిగా హాజరై కెమెరా స్విచ్చాన్ చేశారు. జనసేన పార్టీ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు, భాజపా ఏపీ నాయకులు చౌక్కాకుల వెంకట్రావు స్క్రిప్ట్ అందించారు. సరికొత్త ప్రేమ కథతో రూపొందుతున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.నటీనటులు - శ్రావణ్ కుమార్ రాంది, సుమంత్ మక్కా, జీవన్ జాస్ఫర్, తదితరులు

# ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుక

### - స్వయంగా ఆటో నడుపుతూ ఉత్సాహపరచిన కన్నా




ఆటో డ్రైవర్ల సేవ పథకం ప్రారంభోత్సవంలో కన్నా

**సత్తెనపల్లి,అక్టోబర్ 4(లక్ష్యం న్యూస్):.** ఆటో డ్రైవర్ల సేవ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ..స్వయంగా ఆటో నడుపుతూ ఉత్సాహపరిచిన శాసనసభ్యులు కన్నా..డబ్బులు పడ్డాయంటూ తమ సెల్ ఫోన్ లో వచ్చిన బ్యాంక్ మెసేజ్లను చూపించిన లబ్ధిదారులు..సత్తెనపల్లి నియోజకవర్గంలోని 1266 మంది లబ్ధిదారులకు కోటి తొంబై లక్షల 90 వేల రూపాయల చెక్కును అందజేసిన శాసనసభ్యులు కన్నా..కన్నా మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందని, సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని దసరా కానుకగా అక్టోబర్ 4 న అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని, ఇందుకు రూ.435 కోట్లు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందని,తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్మికుల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుందని, కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వమని.. కార్మికుల పక్షపాతి చంద్రబాబు అని మరోసారి నిరూపితమైందని,అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుటంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని కన్నా తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటే భయపడాల్సిన పరిస్థితులు ఉండేవి. గుంతల రోడ్లు, కేసులు, ఒకవైపు... వైసీపీ నేతల బెదిరింపులు, దౌర్జన్యాలతో ఆటో డ్రైవర్లు పడరాని పాట్లు పడ్డారు. అనేక ఇబ్బందులకు గురయ్యారు.పోలీసుల కేసులతో ఆటో తిప్పాలంటే భయం భయంతో డ్రైవరన్న భయపడే పరిస్థితులు ఉండేవి.గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు మాత్రమే అందజేస్తే... కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందజేస్తోంది.జగన్ రూ.260 కోట్లు ఖర్చు చేస్తే... కూటమి ప్రభుత్వం రూ.435 కోట్లు ఖర్చు చేస్తుంది.ఇప్పటికే రూ.1400 కోట్లు ఖర్చు చేసి గుంతల రహదారులకు మరమ్మత్తులు పూర్తి చేశాం.కూటమి ప్రభుత్వం అందజేసే రూ.15 వేల ఆర్థిక సహాయంతో డ్రైవర్లు తమ వాహనాల రిపేర్లు, మెయింటెనెన్స్, కుటుంబ అవసరాలు ఆసరాగా ఉంటుందని ప్రభుత్వం అందజేస్తోంది.ఆటో డ్రైవర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. వారికి ఆర్థిక చేయూత ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం గౌరవ భృతి అందజేస్తుంది.గత ప్రభుత్వంలో మాదిరిగా కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. గ్రీన్ ట్యాక్స్ లు, రోడ్ ట్యాక్స్ ల భయం లేదు. కార్మికుల, కర్షకుల పక్షపాత ప్రభుత్వం నేడు రాష్ట్రంలో పాలన సాగిస్తుంది.జగన్ హయాంలో దగా.:జగన్ తన హయాంలో ఆటో డ్రైవర్లకు అరకొరగా ఆర్థిక సాయంచేసి మమ అనిపించేశారు.ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ఇచ్చి డీజిల్, పెట్రోల్ ధరలు అమాంతం పెంచి జేబులకు చిల్లుపెట్టాడు.రోడ్ ట్యాక్సులు పెంచేసి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జలగల్లా జగన్ రెడ్డి పీల్చాడు.రాష్ట్రంలో 2.61 లక్షల మంది ఆటో డ్రైవర్లకే పథకం అమలు చేశాడు.వాహన మిత్రతో రూ.10 వేలు ఇచ్చి... ఫైన్స్ ద్వారా ఏడాదికి రూ. 20 వేలు దోపిడీ చేశాడు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సంవత్సరానికి రూ.36 వేలు ఒక్కో ఆటో డ్రైవర్ నుంచి దోపిడీ చేశాడు.మద్యం ధరలు పెంచి మరో రూ.50 వేలు డ్రైవర్ల నుండి గుంజుకున్నాడు.నేడు కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోరి గత ప్రభుత్వం కంటే మిన్నగా రూ.15 వేలు అందజేస్తోంది.15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేయడంతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబం లబ్ధి పొందుతుంది.స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటికే 7 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసి... రూ.300 కోట్లు ఆదా చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ... రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం, అభివృద్ధిని రాష్ట్ర ప్రజలకు అందించేలా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనిచేస్తుందని కన్నా తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాష్ ఆన్ డెలివరీలకు అదనపు ఛార్జీలు.. దోపిడీ చేసే చీకటి విధానంపై కఠిన చర్యలు తీసుకుంటామన్న కేంద్ర మంత్రి

**న్యూ ఢిల్లీ అక్టోబర్ 4 లక్ష్యం న్యూస్**

ఆన్‌లైన్ షాపింగ్ గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం చాలా మంది ఆన్‌లైన్ షాపింగ్‌కే మొగ్గు చూపుతున్నారు. తమకు కావల్సిన వస్తువులను ఈ కామర్స్ ప్లాట్ ఫామ్స్ ద్వారా ఆర్డర్ చేసుకుంటున్నారు. ఇలా కొనుగోలు చేసే వస్తువులకు ఆన్‌లైన్ పేమెంట్‌తో పాటు క్యాష్ ఆన్ డెలివరీ సదుపాయం కూడా ఉన్న విషయం తెలిసిందే. అయితే, కొన్ని సంస్థలు క్యాష్ ఆన్ డెలివరీలకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఫిర్యాదులపై కేంద్రం తాజాగా స్పందించింది. ఈ మేరకు ఆగ్రహం వ్యక్తం చేసింది.క్యాష్ ఆన్ డెలివరీలకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్న సంస్థలపై దర్యాప్తు ప్రారంభించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ వెల్లడించారు. దర్యాప్తు అనంతరం ఆయా సంస్థలపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. క్యాష్ ఆన్ డెలివరీలకు అదనపు ఛార్జీలు వసూలుపై ఓ యూజర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'వర్షాల సమయంలో ఫుడ్ డెలివరీ యాప్‌లు జెప్టో, స్విగ్గీ, జొమాటో విధించే ఫీజులను పక్కనబెట్టండి. ఆఫర్ హ్యాండ్లింగ్ ఫీజు, పేమెంట్ హ్యాండ్లింగ్ ఫీజు, ప్రొటెక్ట్ ప్రామిస్ ఫీజు పేరుతో ఏవేవో ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇలా నాకు రూ. 226 వసూలు చేశారు. ఇకపై యాప్ స్క్రోల్ చేస్తున్నందుకు కూడా ఫీజులేస్తారేమో..?' అంటూ సదరు యూజర్ తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ పోస్టుకు ప్రైజ్ డీటెయిల్స్ కూడా పంచుకున్నారు. ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.దీనిపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ స్పందించారు. క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ ఉపయోగించుకున్నప్పుడు కొన్ని ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల విభాగానికి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. 'ఇలా చేయడం యూజర్లను తప్పుదోవ పట్టించడమే అవుతుంది. దోపిడీ చేసే చీకటి విధానమే దీనిపై ఇప్పటికే దర్యాప్తును ప్రారంభించాం. అలాంటి ప్లాట్‌ఫామ్‌లను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని కేంద్ర మంత్రి తెలిపారు. దేశంలో వేగంగా విస్తరిస్తోన్న ఈ-కామర్స్ రంగంలో పారదర్శకత, న్యాయమైన విధానాలను కొనసాగించేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ప్రహ్లాద్ జోషీ వెల్లడించారు.

# ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలు

హైదరాబాద్, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)

స్థానిక ఎన్నికల సమరానికి ప్రధాన పార్టీలు తెరవెనుక కసరత్తులు వేగవంతం చేశాయి. పదునైన వ్యూహాలతో స్థానిక ఎన్నికల బరిలో సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి. అయితే ఈసారి ఎన్నికలు కాస్త వైవిధ్యంగా కనిపిస్తున్నాయి. బీసీలకు 42శాతం రిజర్వేషన్లతో ప్రజాక్షేత్రంలోకి అధికార కాంగ్రెస్ అడుగుపెడుతోంది. మీరెంతో.. మీకంత.. అంటూ బిసిలను ఐక్యం చేసి, గంపగుత్తగా ఓట్లు సాధించే ప్రయత్నాలు గట్టిగానే చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే అసెంబ్లీలో? బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం, తరువాత గవర్నర్ గ్రీన్ సిగ్నల్, అక్కడి నుండి రాష్ట్రపతి వద్ద వెయిటింగ్ వరకూ కాంగ్రెస్ పాచిక చేరింది. ఇప్పుడు బంతి రాష్ట్రపతి కోర్టులో ఉంది. ఇలా మా?దేం తప్పులేదు, మేము బిసిలకు చేయాల్సిందంతా చేస్తున్నాం, అడ్డుపడుతున్నది బిజేపినే అంటూ బిసిలకు బిజేపిని దూరం చేసే ప్రయత్నం చేస్తోందనేది పొలిటికల్ టాక్. అంతేకాదు బిసిలకు 42శాతం రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నిక్లలో సీట్లు కేటాయిస్తూ గెజిట్ కూడా విడుదల చేసింది. తెలంగాణ వ్యాప్తంగా 31 జిల్లాల్లో , 565 మండలాల్లో స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయి. కొత్త రిజర్వేషన్ల కేటాయింపు తరువాత ఏ కులాలకు తాజాగా సీటు కేటాయింపులు ఎలా ఉన్నాయంటే..ప్రధానంగా జెడ్పీ చైర్ పర్సన్ తాజా లెక్కలు పరిశీలిస్తే బీసీలకు 41.93శాతం , ఎస్సీలకు 19.35, ఎస్టీలకు 12.90 , ఓసీలకు 25.80 శాతం సీట్లు కాటాయించింది. జిల్లాల వారీగా రిజర్వేషన్లు చూస్తే ఖమ్మ జిల్లా జడ్పీ చైర్మెన్ ఎస్టీ అభ్యర్థికి, ములుగు జడ్జీ చైర్మెన్ ఎస్టీ మహిళకు కేటాయించారు. నల్గొండ జడ్పీ చైర్ పర్సన్ ఎస్టీ మహిళకు, వరంగల్ ఎస్టీ, హన్మకొండ , జనగామ జడ్పీలు ఎస్సీ మహిళకు కేటాయించారు. జోగులాంబ గద్వాల్ , రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ పదవులు ఎస్సీ మహిళ, సంగారెడ్డి ఎస్సీ కోటా, జయశకంకర్ భూపాలపల్లి, కరీంనగర్ , కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు బిసి అభ్యర్థులకు కేటాయించారు.నిర్మల్ , నిజామాబాద్ , సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్ జడ్జీలు బీసిలకు కేటాయించారు.మహబూబ్ నగర్ , మంచిర్యాల , నాగర్ కర్నూల్ , వనపర్తి , యాదాద్రి భువనగిరి జడ్పీలు బీసీ మహిళ ఇచ్చారు. ఆదిలాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, నారాయణపేట జడ్పీలు ఓసీ మహిళ కేటాయించారు. భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మహబూబాబాద్ , మెదక్ జడ్పీలు ఓసీ జనరల్ కు ఇచ్చారు. ఇలా స్థానిక ఎన్నికల్లో కీలకంగా మారిన జెడ్పీ చైర్ పర్సన్ స్థానాలో మీరెంతో , మీకంత అనే రూల్ ఫాలో అయ్యింది అధికార కాంగ్రెస్ ప్రభుత్వం.ఓటు బ్యాంకును తేల్చనున్న స్థానిక ఎన్నికలు రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలే తెలంగాణలో అన్ని పార్టీలకు ఆయువుపట్టులాంటివి. స్థానికంగా బలమైన కే?డర్ ను ఏర్పాటు చేసుకోవడంతోపాటు , సర్పంచ్ లు, ఎంపీటీసిలు, జెడ్ పీటీసీలలో ఎక్కువ సీట్లు దక్కించుకోవడం ద్వారా ఓటు బ్యాంక్ ను మరింత బలో?పేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలే సరైన అవకాశం. ఈ ఎన్నికల్లో గెలుపు లెక్కల ఆధారంగానే మరో మూడేళ్ల తరువాత అసెంబ్లీ, పార్లమెంట్ ఫలితాలు ఆధారపడి ఉంటాయి. స్థానిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులే ఆయా పార్టీలు అధికారం చేపట్టడంలో క్షేత్ర స్థాయిలో కీలకంగా వ్యవహరిస్తారు. స్థానిక సంస్థల ఎన్నికలే తెలంగాణలో రెండేళ్ల కాంగ్రెస్ పాలకు కొలమానంగా ఆ పార్టీ భావిస్తోంది. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తుందనే నమ్మకం కల్పించామనే ధీమాతో ఉంది. గత పదేళ్లు అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ కు క్యాడర్ దూరమైయయింది. కేవలం కాంగ్రెస్ విధేయులు మాత్రమే పార్టీలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో సాధ్యమైనంత ఎక్కవ మంది ప్రజాప్రనిధులు కాంగ్రెస్ నుండి గెలిస్తే వారితో వచ్చే క్యాడర్ పార్టీకి బలంగా మారుతుందని అంచానా వేస్తోంది.అందులోనూ 42శాతం బిసి రిజర్వేషన్ సానుకూలంగా ప్రభావం చూపుతుందని భావిస్తోంది రేవంత్ సర్కార్. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ చిత్తశుద్ది చూపించిందనే నమ్మకం జనాల్లోకి వెళ్లిందని, బీసీలంతా తమకే ఓటేస్తారనే బిసి మంత్రులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడం కూడా అనుకూల ఫలితాలు వస్తాయని భావిస్తోంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నాలకు బోనస్ వంటి అంశాలపై కూడా చాలా ఆశలు పెట్టుకుంది. ఇవన్నీ స్థానిక ఓటర్లపై ప్రభావం చూపే అంశాలు. ఈ ఎన్నికల్లో సత్తా చాటి ప్రతిపక్షాలకు గట్టి బదులివ్వాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ.బీఆర్ఎస్ కూడా తామేం తక్కువ తినలేదంటూ స్థానిక పోరుకు సిద్ధంగా ఉంది. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాల సాధిస్తే క్యాడర్ లో కొత్త జోష్ వస్తుందని నమ్ముతోంది. కాంగ్రెస్ సర్కార్ పై వ్యతిరేకత వచ్చిందనేది నిరూపించే ఎన్నికలు ఇవేనని గులాబీ నేతలు భావిస్తున్నారు. గల్లీ ఎన్నికలైనా.. ఢిల్లీ ఎన్నికలైనా కేసీఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారనేది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా నిరూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. బిజెపి కూడా క్షేత్రస్థాయిలో తమ బలాన్ని పరిక్షించుకోవడానికి, లోకల్ గా పార్టీకి చికిత్స చేయడానికి స్థానిక ఎన్నికలే సరైన వేదికగా భావిస్తోంది. పార్టీలో సమన్వయ లోపంతో మంచిఫలితాలు రావడంలేదని భావనలో ఉంది. ఆ లోపాలను స్థానికంగా సరిచేసుకోవాలని, ప్రత్యర్థులకు గట్టి సమాధానం ఇవ్వాలని భావిస్తోంది. 8 ఎంపీలు గెలిచిన మాకు 35శాతం ఓటు బ్యాక్ ఉంది. రూరల్ సైడ్ మా బలం పెరిగింది. స్థానిక పోరులో బిజేపి నంబర్ వన్ లో ఉంటుందని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే తాజా?గా మారిన బీసీ లెక్కల ప్రకారం బీసీలు ఏ పార్టీవైపు ఉంటారనేదాన్నిబట్టే, ఆయా పార్టీల గెలుపు లెక్కలు ఆధారపడి ఉంటాయని రాజకీయనిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఒకే కాలనీకి ఐదు పేర్లు...

**మెదక్, అక్టోబరు 4,లక్ష్యం న్యూస్**

సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఒక చిన్న కాలనీ కులాల కుమ్ములాటలతో వార్తల్లో నిలిచింది. మొదట వినాయక నగర్‌గా ఐక్యంగా ఉన్న కాలనీ, ఆ తర్వాత కులాల ఆధిపత్యంతో విడిపోయింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఆ కాలనీ ఇప్పుడు రెడ్డి, ఆర్యవైశ్య, యాదవ, ముదిరాజ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్‌లుగా పలు పేర్లతో దర్శనమిస్తోంది. ఈ కుల పిచ్చి ఎక్కడికి పోతుందో అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో ఉన్న ముట్రాజ్‌పల్లి రోడ్డు పక్కన ఉన్న కాలనీ వింత ఘటనతో వార్తల్లో నిలిచింది. కేవలం 25 ఇళు ఉన్న ఒక చిన్న కాలనీ ఆరు పేర్లతో దర్శనమిస్తోంది. కాలనీ ఏర్పడిన కొత్తలో అందరూ కలిసికట్టుగా 'వినాయక నగర్' అని పేరు పెట్టుకున్నారు. మొదట అందరిలో ఐకమత్యం వెల్లివిరిసింది. కానీ.. కాలం గడిచేకొద్దీ లోపల దాగి ఉన్న కుల పిచ్చి మెల్లమెల్లగా బయటపడింది. ఆ కాలనీలో 70 శాతం మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆ అహంకారంతో వారు కాలనీ ప్రవేశ ద్వారం వద్ద తమ కులం పేరుతో ఒక బోర్డు పెట్టారు.దీంతో మిగిలిన 30 శాతం కుటుంబాలకు చెందినవారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఏంటండీ ఇది.. మేము కూడా ఇక్కడే ఉంటున్నాం కదా? మాకు కూడా ఇళ్లు ఉన్నాయి. మీరు మీ కులం పేరుతో మాత్రమే బోర్డు పెడితే ఎలా..? మాకు కులం పేరు ఉంది కదా..?' అంటూ నిలదీశారు. అయితే.. మెజారిటీ కుటుంబాలు తమ పంతం వదలలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఐక్యమత్యం మాయమైంది.ఇక ఆ తర్వాత ఎవరికి వారుగా కులాల పేర్లతో బోర్డులు పెట్టడం మొదలుపెట్టారు. ఒక పక్క 'వినాయక నగర్' అని పాత బోర్డు ఉండగానే.. దాని పక్కనే కొత్త బోర్డులు వెలిశాయి. రెడ్డి ఎన్‌క్లేవ్, ఆర్యవైశ్య ఎన్‌క్లేవ్, యాదవ్స్ ఎన్‌క్లేవ్, ముదిరాజ్ ఎన్‌క్లేవ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్ ఇలా ఐదు కులాల పేర్లతో ఐదు కొత్త బోర్డులు పెట్టారు. కేవలం 25 ఇళ్లు ఉన్న కాలనీకి ఇప్పుడు ఐదు పేర్లు. ఈ ఘటన గజ్వేల్‌లో ఒక వింత అయిపోయింది. 'ఈ కాలనీకి వెళ్లాలంటే ఏ అడ్రస్ చెప్పాలి?' అని చర్చించుకుంటున్నారు. మీ కులాన్ని బట్టి ఏదో ఒక వైపునకు వెళ్లండి అని సమాధానం వస్తున్నట్లు స్థానికులు వ్యంగ్యంగా చెబుతున్నారు.ఈ సంఘటనను చూసిన కొందరు 'ఈ కుల పిచ్చి ఫీక్స్‌లో ఉంది. ఎక్కడ చూసినా, ఏ పనిలో చూసినా కులాల ప్రస్తావన వస్తోంది. ఇళ్ల పేర్లను కూడా వదలడం లేదు' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చిన్న కాలనీలో జరిగిన ఈ సంఘటన కులాల మధ్య ఉన్న విభేదాలను, కులగజ్జి ఎంత లోతుగా పాతుకుపోయిందో మరోసారి నిరూపించింది

# సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై రవీందర్ సస్పెండ్

**సంగారెడ్డి లక్ష్యం న్యూస్**

సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ లో ఎస్సై గా పని చేస్తున్న రవీందర్ పై అధికారులు వేటు వేసారు. ఓ కేసు విచారణలో లంచం డిమాండ్ చేసి ఎస్సై రవీందర్ వేధించాడు. ఎస్సై వేధింపులతో లోకేష్ మంజీరా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయంపై లోకేష్ భార్య ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. మల్టిజోన్-ఎవి ఐజీ ఆదేశాలతో ఎస్పీ పరితోష్ పంకజ్ విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు.

## కొండాపూర్ సర్వేనెంబర్ 59లో హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్‌లక్ష్యం న్యూస్

కొండాపూర్ సర్వే నెంబర్ 59 లో హైడ్రా కూల్చివేతలు ప్రారంభించింది. ఇటీవల సుప్రీంకోర్టు లో ప్రభుత్వానికి అనుకూలమైన తీర్పు రావడంతోటి శనివారం ఉదయం నుంచి బిక్షపతి నగర్ లోఉన్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. రెండున్నర దశాబ్దాల నుంచి ఈ భూమిపైన వివాదం నడుస్తూ ఇటీవల కాలంలో సుప్రీంకోర్టులో ఈ స్థలం ప్రభుత్వందే అని తీర్పు రావడంతో స్థలం స్వాధీనం చేసుకుంది. సర్వే నెంబర్ 59లో ఉన్న 36 ఎకరాల స్థలాన్ని 12 మంది రైతుల ఆధీనంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కూల్చివేతల విషయం తెలిసిన స్థానికులు భారీగా అక్కడకు చేరుకొని ఆందోళన చేసారు.

## ముత్యాలపాడు దళితవాడలో బగ్గుమన్న పాత కక్షలు

## - ఇరువర్గాల ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**గూడూరు - లక్ష్యం న్యూస్**

తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం ముత్యాలపాడు దళితవాడ లో అర్థ రాత్రి పాత కక్షలు భగ్గుమన్నాయి.ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో రెండు వర్గాల వారు మద్యం మత్తులో కర్రలు,రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ ఘర్షణలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు... ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. గత కొంతకాలంగా ఇరు వర్గాల మధ్య వివాదాలు నడుస్తున్నాయి. ఈ పాత కక్షలు ఎంతవరకు దారి తీస్తాయో అనే అనుమానాలతో దళితవాడ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# స్థానిక వ్యూహాల్లో కమలం నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్**

తెలంగాణలో స్దానిక సంస్దల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి ప్రధాన రాజకీయ పార్టీలు గెలుపు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. స్థానిక ఎన్నికలంటే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందనే టాక్ ఉన్నప్పటికీ, మేమెక్కడా తగ్గేదే లేదంటున్నాయి బిజేపి ,బీఆర్ ఎస్ పార్టీలు. ముఖ్యంగా బిజేపి ఈసారి లోకల్ వార్ లో సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. అర్బన్ ప్రాంతాల్లోనే పట్టుందనేది కేవలం రూమర్లు మాత్రమే , బిజేపి బలం గ్రామీణ ఓటర్లేనని నిరూపించేందుకు ఇప్పటికే క్యాడర్ ను సన్నద్ధం చేస్తోంది.తెలంగాణ బిజేపికి 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపీలు ఉన్నారు.ఎనిమిది మంది ఎమ్మెల్యేలలో ఏడుగురు గ్రేటర్ బయట గెలిచినవారే. ఎనిమిది ఎంపీల విషయానికి వస్తే , వీరు గెలిచిన పార్లమెంట్ నియోజకవర్గాలు ఎక్కువ గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాలే. ఇది చాలదా మా గెలుపు ఏ స్దాయిలో ఉంటుందో చూపించడానికి అంటోంది కమలం పార్టీ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీ చేస్తాం. గ్రామస్దాయి సర్పంచ్ నుండి జిల్లా స్దాయి జెడ్ పీటిసీ వరకూ బిజెపి అభ్యర్ధులను పోటీకి దించడంతోపాటు, కాంగ్రెస్ ,బిఆర్ ఎస్ ను అధిగమించి , నెంబర్ వన్ స్దానాలు మేమే సాధిస్తామంటున్నారు ఆ పార్టీ కీలకనేతలు.బిజేపికి గ్రామీణ ప్రాంతాల్లో బలమైన క్యాడర్ ఇప్పటి వరకూ లేదు. క్షేత్రస్దాయిలో బలమైన నాయకులు లేరు. ప్రకటించిన స్దాయిలో అభ్యర్ధులను ఈ స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీకి దింపాలన్నా, అంతలా సై అంటూ దూకే అభ్యర్ధులు ఇప్పటి వరకూ లేరు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన తరువాత , పార్టీలోకి వలసలు ఆహ్వానించినా, బిజేపి తలుపులు ఓపెన్ చేసి పెట్టినా, ఆశించిన స్దాయిలో పార్టీలోకి చేరికలు కనిపించలేదు. మరీ ముఖ్యంగా జిల్లా, గ్రామీణ స్దాయిలో బలమైన క్యాడర్ చేరిన దాఖలాలు లేవు.కానీ బిజేపి లెక్కలు మాత్రం మరోలా ఉన్నాయి. తెలంగాణలో గతంలో జరిగిన స్దానిక ఎన్నికల్లో బిజేపికి 8మంది ఎమ్మెల్యేలు, 8మంది ఎంపీలు లేరు. అందులోనూ పార్టీకి దగ్గరైన రూరల్ ఓటింగ్ ఈ స్దాయిలో లేదు. ఇదే ధీమా కమలం పార్టీలో కనిపిస్తోంది. స్దానిక ఎన్నికల్లో గతంతో కంటే మా బలం పెరిగింది, ఇప్పుడు నెంబర్ గేమ్ లో మేము గెలుస్తామంటోంది. తెలంగాణ రూరల్ ఏరియాలో 38శాతం ఓటు బ్యాంక్ మాదేనంటూ కమలం పార్టీ కాన్ఫిడెన్స్ తో ఉంది.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఇప్పటికే రెండు దశలుగా స్దానిక ఎన్నికల వ్యూహాలపై వర్క్ షాపులు నిర్వహించింది బీజేపి. అంతేకాదు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతుందంటే అది కేంద్రం ఇచ్చే నిధులతోనే అనే విషయాలను బలంగా ఓటర్లకు చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఈ సారి బిజేపికి అవకాశం ఇస్తే గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామనే అంజెడాతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్దమైయ్యింది. కేంద్రం ఇచ్చే నిధులను గ్రామాల అభివృద్ధికి వాడకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు దారిమళ్లిస్తున్నాయని ఆరోపిస్తోంది. తాము అధికారంలోకి వస్తే గ్రామాలు, మండలాలు, జిల్లా స్దాయి వరకూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని, అవినీతికి తావులేని పాలన అందిస్తామని క్షేత్రస్దాయిలో వినత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది.అంతేకాదు , కాంగ్రెస్ , బిఆర్ ఎస్ లో సీటు దక్కని అభ్యర్ధులను పార్టీలోకి ఆహ్వానించి , బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోంది తెలంగాణ బిజేపి. ఇదిలా ఉంటే వచ్చే అంసెబ్లీ ఎన్నికల్లో బిజేపి నుండి ఎమ్మెల్యే సీటు ఆశించే? అభ్యర్ధులను సైతం అవసరమైతే జెడ్పీటీసీ లుగా ఈ ఎన్నికల్లో పోటీలో నిలిపేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖ నిఘా

**హైదరాబాద్, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది.సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9 నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అక్రమ మద్యం రవాణాను అడ్డుకునేందుకు తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అప్రమత్తమైంది. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రాకుండా ప్రత్యేక నిఘా పెట్టింది. మద్యం దుకాణదారులకు నియమావళిపై అవగాహన కల్పిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగింది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ రెడీ అయ్యింది. ఈ నెల అనగా అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడికక్కడ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబ్కారీ శాఖ కీలక ప్రకటన చేసింది..తెలంగాణలో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో అబ్కారీ శాఖ అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల నుండి తెలంగాణలో అక్రమంగా మద్యం ప్రవేశించకుండా చూడటం కోసం సరిహద్దుల్లో ఉన్న అన్ని తపాలా, పోలీస్, ఎక్సైజ్ స్టేషన్లను అలర్ట్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 34 ఎక్సైజ్ జిల్లాల పరిధిలోని.. 139 పోలీస్ స్టేషన్లలో గుడుంబా తయారీ, అమ్మకం, సరఫరా మీద ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ కు నల్లబెల్లం మద్యం, ఇతర అక్రమ మద్యం రాకుండా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నారుఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. అబ్కారీ శాఖ అధికారులు.. మద్యం దుకాణదారులను అలర్ట్ చేస్తున్నారు. అక్రమ మద్యం అమ్మకం వల్ల తలెత్తే సమస్యలు, ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పిస్తున్నారు. నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం మాత్రమే దుకాణాలను తాత్కాలికంగా మూసి వేస్తామని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తెలంగాణలోని మొత్తం 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎలక్షన్ జరగనుంది. అక్టోబర్ 9న నామినేషన్ల ప్రక్రియతో మొదలయ్యే ఎన్నికల సమరం.. నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ప్రక్రియతో ముగియనుంది. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.

# నవంబర్ 7న పాన్ ఇండియా భాషలలో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న నేషనల్ క్రష్ రశ్మిక మందన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా.



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు.ఈ రోజు ఓ స్పెషల్ వీడియోతో "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. నవంబర్ 7న ఈ చిత్రాన్ని హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. 'ప్రేమికులుగా మనం ఒకే టైపా, ఒకరికొకరం ఎంతవరకు కరెక్ట్ ?, రకరకాల కారణాలతో కలిసే ప్రేమికుల్లో ఎంతమందికి ఈ క్లారిటీ ఉంటుంది ?. మీకు ఉందా ?, నవంబర్ 7న థియేటర్స్ కు రండి డిస్కస్ చేద్దాం..' అంటూ ప్రేక్షకుల్ని రశ్మిక, దీక్షిత్ ఇన్వైట్ చేస్తున్న రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వీడియో ఇన్నోవేటివ్ గా ఉండి ఆకట్టుకుంటోంది.నటీనటులు - రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు

# యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు" మూవీ నుంచి స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ పాడిన 'అనుకుందొకటిలే..' లిరికల్ సాంగ్ రిలీజ్

యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు" మూవీతో స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ సింగర్ గా మారారు. ఈ చిత్రంలో ఆయన 'అనుకుందొకటిలే..' పాటను పాడటం విశేషం. "సంతాన ప్రాప్తిరస్తు" చిత్రంలో గర్భగుడి వెల్ నెస్ సెంటర్ నిర్వహించే డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ నవ్వులు పంచనున్నారు. తన దగ్గరకు చికిత్స కోసం వచ్చిన కథానాయకుడికి ధైర్యం చెబుతున్న సందర్భంలో డాక్టర్ భ్రమరం పాత్ర నేపథ్యంగా 'అనుకుందొకటిలే..' పాటను ఆకట్టుకునేలా రూపొందించారు.'అనుకుందొకటిలే..' పాట ఎలా ఉందో చూస్తే - అనుకుందొకటిలే, అయ్యిందొకటిలే,అయిపోలేదులే, గేరే మార్చులే, భ్రమరం ఫార్ములా ఫెయిలే అవదులే, కళ్లే మూసుకో, నన్నే నమ్ముకో.. అంటూ వినోదాత్మకంగా సాగుతుందీ పాట. ఈ పాటను సునీల్ కశ్యప్ కంపోజ్ చేయగా, బాలవర్ధన్ లిరిక్స్ అందించారు. వెన్నెల కిషోర్ ప్రొఫెషనల్ సింగర్ లా పాడి ఆకట్టుకున్నారు.విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని





రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.నటీనటులు - విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, హర్షవర్ధన్, బిందు చంద్రమౌళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు

# సుధీర్ ఆనంద్, ప్రసన్న కుమార్ కోట, శివ చెర్రీ, రవికిరణ్, వజ్ర వారాహి సినిమాస్ ప్రొడక్షన్ నంబర్ 1 "హైలెస్సో" పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

సుడిగాలి సుధీర్ గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు.దసరా సందర్భంగా సుధీర్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఇంటెన్స్ అండ్ డివైన్ వైబ్ తో వున్న పోస్టర్ అదిరిపోయింది. ఫస్ట్ లుక్ కి సోషల్ మీడియాలో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటించగా, ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ కీలక పాత్రలో కనిపించనున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.యంగ్ అండ్ టాలెంటెడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఎడిటర్‌గా చోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ బ్రహ్మ కడలి, చింతా శ్రీనివాస్ రైటర్. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.తారాగణం: సుధీర్ ఆనంద్, శివాజీ, నటాషా సింగ్, నక్ష శరణ్, అక్షర గౌడ, మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య



# విష్ణు విశాల్ డార్క్ అండ్ సస్పెన్స్ ఫుల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఆర్యన్ అక్టోబర్ 31న శ్రేష్ట్ మూవీస్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్



తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడైన హీరో విష్ణు విశాల్, విష్ణు విశాల్ స్టూడియోస్, శుభ్ర ఌ ఆర్యన్ రమేష్ లతో కలిసి నిర్మించిన 'ఆర్యన్' అనే గ్రిప్పింగ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ తో వస్తున్నారు. ఈ చిత్రానికి ప్రవీణ్ కె దర్శకత్వం వహించారు. మేకర్స్ ఇటీవల టీజర్ ను విడుదల చేశారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది.ఆర్యన్ చిత్రం అక్టోబర్ 31న విడుదల కానుంది. హీరో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో శ్రేష్ట్ మూవీస్ ద్వారా విడుదల చేయనున్నారు. అనేక బ్లాక్ బస్టర్లను అందించిన ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్ బ్యానర్ మద్దతుతో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. శ్రేష్ట్ మూవీస్ గతంలో విక్రమ్, అమరన్, థగ్ లైఫ్ వంటి చిత్రాలను విడుదల చేశారు.సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు.విష్ణు విశాల్ ఈఎఫ్ఐ చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. హరీష్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, గిబ్రాన్ సంగీతం, శాన్ లోకేష్ ఎడిటర్.ట్రైలర్, ఆడియో లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్‌లు త్వరలో అనౌన్స్ చేస్తారు. తారాగణం - విష్ణు విశాల్, సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి

# మారనున్న ఆ 26 రోడ్లు

**విశాఖపట్టణం అక్టోబరు 4,లక్ష్యం న్యూస్**

విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు.విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభతరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు.భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరం–సోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది.2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎటిఖీఆం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద




ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.అడవివరం – గండిగుండం.. చిప్పాడ – పోలిపిల్లి.. నేరెళ్లవలస – తాళ్లవలస.. బోయపాలెం – మంగమారిపేట.. పరదేశిపాలెం – గంభీరం.. శివశక్తి నగర్ – ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం – హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు. ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## మాగుడు గడ్డితో ఉపాధి, ఆదాయం

అనంతపురం, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్

మాగుడు గడ్డి కొరతతో సతమతమైన ఇద్దరు రైతులు, ఉమామహేష్, నజీర్‌లు ప్రభుత్వ రాయితీతో మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించారు. ఇది విజయవంతంగా నడుస్తూ, తమ అవసరాలు తీర్చడమే కాకుండా 20 మందికి ఉపాధి కల్పిస్తోంది. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల నుండి భారీ డిమాండ్ ఉంది. ఈ కేంద్రం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతూ, కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు.ఇద్దరు రైతులు తమ పొట్టేళ్లకు మేతకు మాగుడు గడ్డి కోసం ఇబ్బందిపడ్డారు. ఇతర ప్రాంతాల్లో గడ్డి కోసం తిప్పలుపడ్డారు. అప్పుడు స్థానికంగానే ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో, ప్రభుత్వ రాయితీతో యంత్రాలు కొని, మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పుడు వారు దానిని విజయవంతంగా నడుపుతూ.. ఈ కేంద్రం ద్వారా కేవలం తమ అవసరాలు తీర్చుకోవడమే కాదు మరో 20 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వీరు కూడా ఉపాధి, ఆదాయం పొందుతున్నారు.మాగుడు గడ్డి కోసం మొక్కజొన్న పంటను కోతకు రాకముందే పాల కంకి దశలోనే రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. మొక్కజొన్న ఎకరా పంటను రూ.30 వేల నుంచి రూ.42 వేలకు తీసుకుంటారు. ఈ మొక్కజొన్న పంటను యంత్రాల సాయంతో నూర్పిడి చేస్తారు. అనంతరం దీనికి కొన్ని పోషకాలు కూడా కలుపుతారు.. దానిని మాగుడు గడ్డి బేల్స్‌గా మారుస్తారు. ఈ దీనిని పశువులు, పొటేళ్లకు దాణాగా వినియోగిస్తారు. ఈ మాగుడు గడ్డిని టన్ను రూ.6,500 నుంచి రూ.7 వేల వరకు ధర పలుకుతుంది.విడపనకల్లు మండలం కరకముక్కలకు చెందిన ఉమామహేష్, పాల్తూరుకు చెందిన నజీర్ మాగుడు గడ్డి ప్రాధాన్యతను గుర్తించారు. వారు ఆరు యంత్రాలు, మూడు ట్రాక్టర్లు కొనుగోలు చేసి, ఏడాదిలో పది నెలలపాటు మాగుడు గడ్డిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.1.20 కోట్లు పెట్టుబడి పెట్టగా, రూ.45 లక్షలు రాయితీగా వచ్చింది. ప్రస్తుతం వారు నెలకు రూ.1.20 లక్షలు రుణ ఈఎంఐ చెల్లిస్తున్నారు. దీనితోపాటు, నెలకు రూ.1.5 లక్షలు నిర్వహణ ఖర్చుల కోసం వెచ్చిస్తున్నారు.ఈ మాగుడు గడ్డికి డిమాండ్ కూడా ఉంది.. హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, నెల్లూరు వంటి ప్రాంతాల్లోని రైతులు ఆర్డర్లు పెట్టి మరీ కొనుగోలు చేస్తున్నారు. దీనిని పశువులు, జీవాల మేతకు ఉపయోగించుకుంటున్నారు. అంతేకాదు అనంతపురం జిల్లా కలెక్టర్ కూడా ఈ మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం గురించి తెలిసి రైతులను అభినందించారు. తాము గతంలో పశువుల, జీవాల మేత విషయంలో ఇబ్బంది పడ్డామని.. ఈ సమస్యకు పరిష్కారంగా ఇలా మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం దిశగా ఆలోచన చేశామన్నారు. తమ ప్రయత్నం ఫలించిందని.. ఈ మాగుడు గడ్డి ఒక బేల్ రెండు నెలలకుపైగా నిల్వ ఉంటుందని.. ఒకవేళ బేల్ విప్పితే వారం మాత్రమే వాడుకోవచ్చని తెలిపారు రైతులు. మొత్తం మీద ఇద్దరు రైతులకు వచ్చిన వినూత్న ఆలోచనతో వారు అవసరాలు తీరడంతో పాటుగా ఆదాయం కూడా వస్తోంది.. అలాగే మరికొందరికి ఈ కేంద్రం ద్వారా ఉపాధి కూడా కల్పిస్తున్నారు.

## అఖిలకు ఎదురుదెబ్బలు

**కర్నూలు అక్టోబరు 4, లక్ష్యం న్యూస్**

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గంగుల కుటుంబం ఎటు వెళ్లింది? అఖిలప్రియ దెబ్బకు నిలబడలేకపోతున్నారా? లేక మౌనంగానే కొంతకాలం ఉండటం మంచిదని భావిస్తున్నారా? అన్నదిమాత్రం తెలియడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి మాత్రం యాక్టివ్ గా పాల్గొనడం లేదని తెలిసింది. ఆయన తన వద్దకు వచ్చే కార్యకర్తలతో సమావేశం కావడం మినహాయించి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పర్యటనలకు ఆసక్తి చూపడం లేదని సమాచారం. అందుకే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి కొంత కాలం వెయిట్ చేసిన తర్వాత తిరిగి యాక్టివ్ అవ్వడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డిని పార్టీ నాయకత్వం ఇటీవల ప్రశ్నించిందని సమాచారం. ఆళ్లగడ్డలో 2019 ఎన్నికల్లో అప్పటి టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను ఓడించి గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత అయితే 2019 లో జరిగిన ఎన్నికల్లో రెండు సీట్లను భూమా కుటుంబం కోల్పోయింది. ఆళ్లగడ్డలో గంగుల కుటుంబాన్ని రంగంలోకి దింపిన వైసీపీ విజయం సాధించింది. గంగుల కుటుంబం ఎప్పటి నుంచో ఆళ్లగడ్డపై పట్టు సాధించాలన్న ప్రయత్నంలో ఉంది. 1985లోనే గంగుల కుటుంబం ఆళ్లగడ్డ నుంచి గెలిచింది. ఆ తర్వాత 2019 వరకూ ఆ కుటుంబానికి గెలుపు దక్కలేదు. మూడున్నర దశాబ్దాల తర్వాత గంగుల ఇంట్లో గెలుపు బాజాలు వినిపించాయి. 2019 ఎన్నికల్లో గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి గెలుపొందారు. దీంతో భూమా కుటుంబానికి సరైన ప్రత్యర్థి గంగుల అని ప్రజలు కూడా గుర్తించినట్లయింది అయితే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోవడంతో పాటు ఆళ్లగడ్డలోనూ గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి కూడా డీలా పడ్డారు. మొన్నటి ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఓటమి పాలయినా ఆళ్లగడ్డలో తమ గెలుపు ఖాయమని భావించారు. కానీ ఆళ్లగడ్డ ప్రజలు కూడా గంగుల బిజేంద్రనాథ్ రెడ్డిని ఓడించారు. దీంతో ఆయన ఒకింత డీలా పడ్డారని తెలిసింది. దీంతో పాటు అఖిలప్రియ భూమా కుటుంబ సభ్యుల మధ్య తలెత్తిన విభేదాలను కూడా సక్రమంగా ఉపయోగించుకోలేకపోతున్నారన్న కామెంట్స్ ఆళ్లగడ్డలో వినిపిస్తున్నాయి. గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి మరోసారి తన గెలుపు ఖాయమని, అయితే మరికొంత కాలం తర్వాత పార్టీలో యాక్టివ్ అవుతానని సన్నిహితులకు చెబుతున్నట్లు తెలిసింది. మొత్తం మీద అఖిలప్రియ దెబ్బకు గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి అండర్ గ్రౌండ్ లోకి వెళ్లారంటూ సెటైర్లు వినపడుతున్నాయి

# మంత్రులకు ఫుల్ క్లాస్

**విజయవాడ, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్**

కారణాలు ఏమైనా కావచ్చు కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? అసెంబ్లీ సమావేశాల్లో కావాలనే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారా? ఇకపై వారి నోటికి కళ్లెం వేయాల్సిందేనా? కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులకు ఏం చెప్పారు? నోరు జారిన ఎమ్మెల్యేలకు తాళం వేయాల్సిందేనని ఎందుకన్నారు? ఇవే ప్రశ్నలు చాలామంది ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. బాబు క్లాస్ వెనుక, ఇక వారికి నోళ్లకు తాళం. శుక్రవారం కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబు మంత్రులతో కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా మాట్లాడారు. ఒకానొక దశలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేస్థాయికి వెళ్లారు. వెంటనే వాళ్లని పిలిపించుకుని మరీ క్లాస్ పీకారు. కేబినెట్ భేటీ తర్వాత కూడా ఇదే విషయంపై రియాక్ట్ అయ్యారు సీఎం చంద్రబాబు. ఇష్టానుసారంగా మాట్లాడే సభ్యులను నియంత్రించాల్సిన బాధ్యత జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులదేని తేల్చిచెప్పారు. ఇన్‌ఛార్జి మంత్రులకు–శాసనసభ్యులకు మధ్య సమన్వయం ఉండాల్సిందేనన్నారు. అది ఎక్కడో మిస్సవుతుందన్నారు. ఆ విషయాన్ని చాలామంది మంత్రులు మర్చిపోయినట్లు ఉన్నారంటూ క్లాస్ తీసుకున్నారు. ఇన్‌ఛార్జుల మంత్రులదే బాధ్యత. జిల్లాల్లో పాలనా వ్యవహారాలు చూడటానికి ఇన్‌ఛార్జి మంత్రులు అవసరం లేదన్నారు. అందుకు కలెక్టర్లు ఉన్నారని అన్నారట. ఎమ్మెల్యేలతో సమన్వయం, పొలిటికల్ మేనేజ్‌మెంట్, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులకు జిల్లాలో ఎమ్మెల్యేలపై నియంత్రణ లేకపోతే ఎలాని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేలు తెలిసో తెలియకో పరిధులు దాటి ఉండవచ్చని, అలా జరగకుండా చూడాల్సింది ఇన్‌ఛార్జి మంత్రులేనన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఫ్లోర్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, ఆ బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులు తీసుకోవాలన్నది సీఎం మాట. మంత్రులు వారి వారి శాఖలకు సంబంధించి విపక్షాల నుంచి ఎలాంటి విమర్శలు రాకుండా చూసుకోవాలన్నారు. ఒకవేళ వస్తే వెంటనే వెంటనే కౌంటర్ ఇచ్చేదిగా ఉండాలన్నారు. మంత్రులు తాము ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాలకు ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. కేబినెట్ సమావేశానికి నలుగురు మంత్రులు రాలేదు. వారిలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జ్వరంతో బాధపడుతుండడంతో రాలేదు. మరో ఇద్దరు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్ విదేశీ పర్యటనలో ఉన్న విషయం తెల్సిందే. సీఎం చంద్రబాబు.. మంత్రులకు క్లాస్ తీసుకున్న విషయం తెలియగానే కొందరు ఎమ్మెల్యేలు రకరకాలుగా ఆఫ్ ద రికార్డులో చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఓవరాల్‌గా పరిశీలిస్తే ఇన్ ఛార్జ్ మంత్రులకు సీఎం చంద్రబాబు ఫుల్ రైట్స్ ఇచ్చినట్టు కనిపిస్తోంది

## గూగుల్ కు అడ్డంకులు... సీఎం సీరియస్

**విశాఖపట్టణం, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్::**విశాఖ నగర అభివృద్ధిపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా దిగ్గజ ఐటి సంస్థలు విశాఖకు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రధానంగా ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఏపీ ప్రభుత్వం భూమిని కేటాయించేందుకు కూడా సిద్ధపడింది. అయితే గూగుల్ సెంటర్ కు ఇవ్వనున్న భూమికి సంబంధించి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. భూసేకరణను వ్యతిరేకిస్తూ కొంతమంది కోర్టులో కేసులు వేశారు. అయితే రైతులకు తెలియకుండా తప్పుడు కేసులు వేసినట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు దిశగా అడుగులు వేస్తోందిఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా చంద్రబాబునువిశాఖ కలెక్టర్ హరేందిర ప్రసాద్ విమానాశ్రయంలో కలిశారు. గూగుల్ డేటా సెంటర్ భూసేకరణ పురోగతి, ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబుకు కలెక్టర్ వివరించారు. అయితే రైతుల ముసుగులో కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కేసులు వేసినట్లు చంద్రబాబు తెలుసుకున్నారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ఆటంకాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతులకు సంబంధం లేకుండానే వారి పేర్లతో కేసులు వేయడం.. అందులో చనిపోయిన ఓ రైతు పేరు ఉండడం పై తీవ్రంగా పరిగణించాలని చంద్రబాబు ఆదేశించారు.మరోవైపు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావునిర్వాసితుల తరుపున కొన్ని అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇంటి నిర్మాణానికి మూడు సెంట్లు స్థలం డిమాండ్ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లారు గంటా శ్రీనివాసరావు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. భూసేకరణకు సంబంధించి ఒకసారి పరిహారం ప్రకటించిన తర్వాత.. దాన్ని పెంచడం ఎక్కడ జరగదని.. ఇక్కడ రైతుల విజ్ఞప్తిని తప్పకుండా పరిగణలోకి తీసుకుందామని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే రైతుల ముసుగులో వైసీపీ నేతలు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అడ్డుకుంటున్న విషయంపై మాత్రం చంద్రబాబు సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. మరి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి

## అరణి శ్రీనివాస్ కు తప్పని పాత వాసనలు

**తిరుపతి, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్**

తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్ లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు. జనసేన నాయకులే ఆరణి శ్రీనివాసులుపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మరొకవైపు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కూడా ధీటుగా ఆరణి శ్రీనివాసులు స్పందించక పోవడం కూడా ఆరణిపై ఆగ్రహానికి కారణమయిందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నప్పటికీ పాత పరిచయాలతో ఆరణి శ్రీనివాసులు స్పందించడం లేదన్న అనుమానం పార్టీ నాయకత్వంలో వక్తమవుతుంది.. ఇటీవల తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లాస్ పీకారని తెలిసింది. ఇలాగైతే ఎలా.. కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలను కలుపుకుని పోవాలని పవన్ కల్యాణ్ చెప్పారట. పాత పరిచయాలుంటే వాటిని వదిలేయాలని, జనసేనలో కొనసాగాలనుకుంటే మారాలని ఆరణి శ్రీనివాసులుకు పవన్ కల్యాణ్ ఒకింత సీరియస్ గానే చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆరణి శ్రీనివాసులు ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి చేసే విమర్శలకు స్పందిస్తున్నారనితెలిసింది. మరొకవైపు తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతల నుంచి కూడా పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు ఆరణి శ్రీనివాసులుపై పవన్ కల్యాణ్ ఒక కన్నేసి ఉంచినట్లు సమాచారం. దీంతో వచ్చే ఎన్నికల్లో ఆరణి శ్రీనివాసులుకు టిక్కెట్ దొరుకుతుందా? అన్న డౌట్ కూడా పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు.

## చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!

**కాకినాడ, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్**

గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తెలిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గురించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈ చీరమేను రేటు కూడా అంతే స్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకాలు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మకాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేను ను కొనేందుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ మాసాల్లో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుందంటుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూహంగా నీటి ఉపరితలంపై నురగలా తేలుతూ కదులుతుంటాయి.. నీటి అలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమూహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది.ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలో ఉంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూహంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది.. అందుకే వీటికి చీరమేను అనే పేరు వచ్చిందంటారు.. అయితే ఇప్పుడు సీడ్ నెట్ అందుబాటులో ఉండడంతో వీటితోనే చీరమేనును పట్టుకుంటున్నారు.గోదావరిలో అరుదుగా దొరికే ఈ సీజనల్ చీరమేను కోసం మాంస ప్రియులు ఎందుకు అంతగా ఎగబడతారు అంటే వీటితో చేసిన వంటకాలు అంత రుచిగా ఉంటాయని చెబుతుంటారు.. చీరమేను చింతకాయ పులుసు, చీరమేను మసాలా కూర, చీరమేనుతో కలిపి వేసిన గారెలు అబ్బో ఆ టేస్టే వేరే లెవెల్ అంటుంటారు గోదావరి ప్రజలు.. ప్రస్తుతం చీరమేను యానాం చేపలమార్కెట్‌లో దొరుకుతోంది.. ధవళేశ్వరం, అంతర్వేది, ఓడలరేవు ఇలా చాలా ప్రాంతాల్లో ఈ చీరమేను లభ్యం అవుతోంది.. కొంతమంది కిలోల లెక్కన విక్రయాలు చేస్తుండగా కొంత మంది కొలతల ప్రకారం అంటే శేరు, తవ్వ, సోల ప్రకారం కొలిచి అమ్ముతున్నారు. ఇక రోజూ జరిగే యానాం చేపల మార్కెట్‌లో నిర్వహించే వేలంపాటలో ఓ బకెట్ చీరమేను రూ.26 వేలు నుంచి రూ.28 వేలు వరకు ధర పలుకుతుండడం విశేషం.. ఇక్కడి నుంచి విదేశాలకు సైతం ప్యాక్‌చేయించుకుని తీసుకెళ్తున్నారు మాంస ప్రియులు..

## అరకు పర్యాటకులకు
# కారివాన్...

విశాఖపట్టణం, అక్టోబరు 4, లక్ష్యం న్యూస్

విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని సమకూర్చారు. ఒఖఆఅతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. ఒఖఆఅ ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళ్తుంది.ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారివ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాటకాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కారవాన్‌లో స్టార్ హోటల్ రేంజ్ సౌకర్యాలతో వివిధ ప్రదేశాలను చూసేందుకు వీలుగా ఉంటుంది. రాష్ట్ర పర్యాటక రంగానికి ఒక మంచి ప్రోత్సాహకమని చెబుతున్నారు.అయితే ఇప్పటికే వీకెండ్‌లో చిన్న, చిన్న కారవాన్లలో వెళ్లడానికి ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. అరకు, పాడేరు, లంబసింగి, వంజంగి, అనంతగిరి, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు వెళు న్నారు. శనివారం ఉదయం బయల్దేరి, ఆదివారం రాత్రికి తిరిగి వస్తున్నారు. ఐదు నుంచి పది మందికి సరిపడేలా, ఏడు సీట్ల కార్లు, 12 సీట్ల వ్యాన్లను కారవాన్లుగా మార్చుతున్నారు. వీటిలో నిద్రపోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, కుర్చీలు ఉంటాయి. కొన్ని చోట్ల మనమే డ్రైవింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. కుటుంబంతో కలిసి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు. పర్యటనకు వెళ్లే వారి సంఖ్యను బట్టి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయి. గాజువాక, మురళీనగర్, మధురవాడ, బీచ్ రోడ్డు ప్రాంతాల నుండి వీటిని తీసుకోవచ్చు.పర్యటనలకు వెళ్లేవారి కోసం ప్రత్యేక వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారాన్ని స్వయంగా వండుకోవచ్చు. ఇందుకోసం వాహనంలోనే స్టవ్, మినీ కిచెన్ ఉంటాయి. కుటుంబ సభ్యులు సరదాగా కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. మ్యూజిక్ నైట్, క్యాంప్‌ఫైర్ వంటి వినోద కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. ప్రయాణ దూరం, ఉండే రోజులను బట్టి రుసుము వసూలు చేస్తారు. వివిధ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కారవాన్‌లను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే ప్యాకేజ్ వివరాలపై క్లారిటీ వస్తుందంటున్నారు.

## పెళ్లయిన ఆరు రోజులకే యువతి ఆత్మహత్య

**కరీంనగర్ లక్ష్యం న్యూస్**

ప్రేమ పెళ్లి చేసుకున్న ఆరు రోజులకే యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండిలో విషాదం నింపింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామ శివారులోని ఒడ్డెర కాలనీకి చెందిన అల్లెపు గంగోత్రి(22), అదే కాలనీకి చెందిన సంతోష్ ప్రేమించుకున్నారు. పెద్దల సమక్షంలో సెప్టెంబరు 26న పెళ్లి చేసుకున్నారు. దసరా పండగ సందర్భంగా ఈ నెల 2న గంగోత్రి భర్తతో కలిసి పుట్టినింటికి వచ్చింది. ఆ రోజు రాత్రి భోజనం చేస్తున్న సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అనంతరం సంతోష్ భార్యతో కలిసి తన ఇంటికి వెళ్లారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత గంగోత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కాగా భర్తతో జరిగిన గొడవతో మనస్తాపానికి గురవడం, అత్తింట్లో ఏదైనా జరగడం వల్ల తన కూతురు బలవన్మరణానికి పాల్పడి ఉంటుందని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు....

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO